www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...
గురువారం 31 - 7 - 2025 సంపుటి : 1 సంచిక : 26 పేజీలు : 12 వెల : 5/- తెలంగాణ/ఆంధ్రప్రదేశ్




## విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం
# సంస్కరణలు



మరో డిస్కంను ఏర్పాటు చేయాలి - అందుకోసం అధికారులు ప్రణాళికలు రూపొందించాలి
ఉచిత విద్యుత్‌ను ఈ డిస్కం పరిధిలోకి తీసుకురావాలి - రుణాలపై పది శాతం వరకు వడ్డీలు
చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయి - తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా ప్రణాళికలు
సిద్ధం చేయాలి - ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తేవాలి
సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన భవనాలను గుర్తించే బాధ్యత కలెక్టర్లకు అప్పగించాలి
- ఇంధన శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో...

### జీఎస్ఎల్వీ-
## ఎఫ్16 ప్రయోగం విజయవంతం..

నిర్దేశిత కక్ష్యలోకి 'నైసార్' ఉపగ్రహం
ఇస్రో-నాసా కలిసి ప్రయోగించిన
తొలి ఉపగ్రహం ఇదే
అత్యంత శక్తిమంతమైన ఎర్త్ అబ్జర్వేషన్
శాటిలైట్లలో ఇది ఒకటి



2లో...

## పహల్గాం దాడిలో లష్కరే తొయిబా హస్తం

జాతీయ భద్రత అనేది కాంగ్రెస్
ప్రాధాన్యం కాదు
కాంగ్రెస్ ప్రభుత్వమే పీవోకేను
పాకిస్థాన్‌కు అప్పగించింది
బీజేపీ ప్రభుత్వం మాత్రం తిరిగి
దానిని స్వాధీనం చేసుకుంటుంది
కేంద్ర హోంమంత్రి అమిత్ షా



### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40కోట్ల విలువైన
## గంజాయి పట్టివేత

**గంజాయి స్వాధీనం, మహిళ అరెస్టు**

విశ్వంభర, హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద 40 కిలోల గంజాయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకొని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి భారత్‌లోని వివిధ ప్రాంతాలకు నేరుగా విమాన సర్వీసులున్నా.. అనుమానం రాకుండా ఉండేందుకు ఆమె బ్యాంకాక్ నుంచి దుబాయ్ మీదుగా భారత్‌కు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## తేలనున్న 10మంది ఎమ్మెల్యేల భవితవ్యం

శాసనసభ్యుల అనర్హత పిటిషన్‌పై
నేడు తుది తీర్పు వెల్లడించనున్న సుప్రీం కోర్టు



2లో...



## సాగర్‌కు పోటెత్తిన వరద..

**26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల**
**586.5 అడుగులకు చేరిన నీటిమట్టం**

**విశ్వంభర, సాగర్:** నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# వడ్డీ రేటు తగ్గించండి

### ఆర్ఈసీ సీఎండీని కోరిన మంత్రి ఉత్తమ్



విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టుల కోసం ఆర్ఈసీ (రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్) నుంచి తీసుకున్న రుణానికి వడ్డీ అధికంగా ఉందని.. తగ్గించాలని ఆర్ఈసీ సీఎండీ జితేంద్ర శ్రీవాస్తవను బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా కోరారు. ఆర్ఈసీ నుంచి అధిక వడ్డీకి రూ.16,000 కోట్లు ప్రభుత్వం అప్పుగా తీసుకుం దని పేర్కొన్నారు. వడ్డీ రేటును తగ్గించడంతోపాటు రుణ చెల్లింపు కాలపరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. తమ అభ్యర్థనను పరిశీలిస్తామని సీఎండీ చెప్పినట్లు మంత్రి తెలిపారు.

### యూరియా కోసం రైతుల తిప్పలు..
## బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

చేయని గొప్పలు
చేసినట్లుగా
చెప్పుకొంటున్నారు..
రాష్ట్రానికి అవసరం
12లక్షల మెట్రిక్ టన్నులు..
కేంద్రం సరఫరా చేసింది
9.80 లక్షల మెట్రిక్
టన్నులు..
మంత్రి తుమ్మల
నాగేశ్వరరావు...



2లో...

### వెట్టిచాకిరీ విముక్తి కార్మికులకు
# ఇందిరమ్మ ఇల్లు..

దశాబ్దాలు
గడుస్తున్నా
ఇప్పటికి
కొనసాగడం
అత్యంత దుర
దృష్టకరం




2లో...

వెట్టిచాకిరీ, అక్రమ రవాణా ఫిర్యాదుల స్వీకరణకు
ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్? - మంత్రి వివేక్ వెంకటస్వామి

## కేపీహెచ్‌బీలో ఎకరా రూ.65కోట్లు

రికార్డు సృష్టించిన కమర్షియల్
ఓపెన్ ల్యాండ్ ధర
కొనుగోలు చేసిన ఇన్‌స్టిట్యూట్
ఆఫ్ చార్టర్ అకౌంటెన్సీ ఆఫ్
ఇండియా సంస్థ



విశ్వంభర, హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు (కేపీహెచ్‌బీ) కాలనీలో ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలు గో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌చైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గేటెడ్ కమ్యూనిటీల్లోని ప్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా తేల్చాల్సిందే



వైశ్య వికాస వేదిక ఛైర్మన్ డా.కాచం
వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం
నకిరేకల్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ
నకిరేకల్ పట్టణంలో రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరణ

**విశ్వంభర, నకిరేకల్:** ఆగస్టు 3న తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో జరిగే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్ర మంను విజయవంతం చేద్దాం అని నకిరేకల్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ అన్నారు. . బుధ వారం నకిరేకల్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి కాచం సత్యనారాయణ గుప్త ముఖ్య అతిథిగా హాజరై వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా తేల్చాల్సిందేనని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ లో వర్గీకరణ తేవాలని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా వైశ్యులను గుడి , బడి వద్ద సేవా కార్యక్రమా లకు వాడుకుంటున్నారే తప్ప, రాజకీయంలో సీట్లు కేటాయించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశు ్యలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్, వైశ్యవికాసవేదిక గౌ: సలహాధారులు కోటగిరి దైవాధీనం, నకిరేకల్ మండల అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ గారు నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు వీరవెల్లి రఘు , టౌన్ సెక్రెటరీ ఉప్పల సంతోష్ , నకిరేకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమా కృష్ణమూర్తి , ఆర్యవైశ్య జిల్లా నాయకులు సోమ యాదగిరి , మంచుకొండ సోమయ్య , గుండా వెంకటయ్య , ఉప్పల రమేష్,శ్రీ కాకుళ వెంకన్న, ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు వీర్లపాటి నరసిం హ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ , శ్రీ వాసవి సేవా సంఘం నల్గొండ డిస్టిక్ అధ్యక్షుడు శ్రీకాకుళ మిధున్ , ఆర్యవైశ్య సంఘం మెంబర్లు కార్యకర్తలు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు

**మొదటిపేజీ తరువాయి...**
విశ్వంభర, హైదరాబాద్ః రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు.ఇందులో భాగంగా రాష్ట్రం లో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్పీసీడీఎల్, ఎస్పీడీసీఎల్‌తో పాటు కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు.రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్ ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు.డిస్కమ్ ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.డిస్కమ్ ల పునరవ్యవస్తీకరణ తో పాటు విద్యుత్ సంస్థల పై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని అదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాల తో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని ఆదేశించారురాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించిన సీఎం అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని అధికారులకు సూచించిన సీఎం యుద్ధప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, టీజీ జెన్‌కో సీఎండీ హరీష్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, టీజీరెడ్కో వీసీ అండ్ ఎండీ అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు



# తేలనున్న 10మంది ఎమ్మెల్యేల భవితవ్యం



మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, తెలంగాణ బ్యూరోః
బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన 10మంది ఎమ్మెల్యేల భవితవ్యం ఎట్టకేలకు తేలనుంది. ఆ పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ముగిసింది. ఇప్పటికే పలుమార్లు ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ఎమ్మెల్యేల అనర్హతపై రేపు తుది తీర్పును వెలువరించబోతోంది. కాగా, తెలంగాణ స్పీకర్ కార్యదర్శి తరఫున న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. కౌశిక్ రెడ్డి తరఫున ఆర్యామ సుందరం వాదించారు. అనంతరం ఇరు పక్షాల వాదనలను ముగించిన సుప్రీంకోర్టు ఏప్రిల్ త్రీన తీర్పును రిజర్వులో చేసింది.ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలు ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు . ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. దీంతో రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజేఐ సూచించారు. ఆయన తిరస్కరించడంతో.. అభిశంసనకు సిఫారసు చేశారు. జస్టిస్ వర్మ అభిశంసనకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# జీఎస్ఎల్వీ- ఎఫ్16 ప్రయోగం విజయవంతం..

**మొదటిపేజీ తరువాయి...**
విశ్వంభర, నేషనల్ బ్యూరోః అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక ముందడుగు వేసింది. 'నాసా, ఇస్రో సింథటిక్ ఎపెర్చర్ రాడార్' భూపరిశీలన ఉపగ్రహం ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్- షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16 వాహక నౌక.. 2,393 కిలోల బరువున్న 'నైసార్' ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఇస్రో-నాసా కలిసి ప్రయోగించిన తొలి ఉపగ్రహం ఇదే. అత్యంత ఖరీదైన ఉపగ్రహంగానూ నిలిచింది. దీని కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లను సమకూర్చగా.. భారత్ 90 మిలియన్ డాలర్లను ఇచ్చింది. అంతరిక్షంలోకి ఇప్పటివరకు చేర్చిన అత్యంత శక్తిమంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఇది ఒకటిగా నిలిచింది.
ఈ ఉపగ్రహాన్ని ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ), నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్)లు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. దీంతో నైసార్ (నాసా-ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్) అని పేరు పెట్టారు. వివిధ పరిశోధనల్లో కొత్త ఒరవడిని ఇది తీసుకురానుంది. రెండు సింథటిక్ అపర్చర్ రాడార్లు (సార్) అమర్చిన తొలి ఉపగ్రహం ఇదే.

**చాలా ప్రత్యేకతలు..**
ఈరెండు రాడార్లు భారీ డిష్ ఆకారంలో ఉంటాయి. ఇవి భూమి పైకి మైక్రోవేవ్, రేడియో సంకేతాలు పంపి.. తిరిగివచ్చిన వాటిని విశ్లేషించి చిత్రాలను తయారుచేస్తాయి. ఈ యాంటీన్నా 12 చదరపు మీటర్ల వైశాల్యం ఉటుంది. దీనిని మడతపెట్టి అంతరిక్షంలోకి పంపిస్తారు. ఇది భూమిపై దాదాపు 20 కిలోమీటర్ల వైశాల్యంలోని ప్రదేశాలను చిత్రీకరించగలదు. ఇస్రోకు చెందిన రిశాట్ సిరీస్‌లో ఒక 'సార్'ను అమర్చిన ఉపగ్రహాలు ఇప్పటికే అంతరిక్షంలో ఉన్నాయి.
నైసార్‌కు ఉన్న రెండు రాడార్లలో ఒకటి ఎల్-బ్యాండ్ ఫ్రీక్వెన్సీ, మరొకటి ఎస్-బ్యాండ్ ఫ్రీక్వెన్సీల్లో పనిచేస్తాయి. ఒకే ప్రదేశానికి సంబంధించి ఏకకాలంలో వేర్వేరుగా చిత్రాలను తీసే అవకాశం లభిస్తుంది. ఈ రాడార్లు పగలు, రాత్రి తేడా లేకుండా మేఘాలు, పొగ, వర్షం, పొగమంచులో స్పష్టంగా ఫొటోలను ఇవ్వగలవు. ఏకకాలంలో వందలాది అగ్నిప్రర్వతాల్లో మార్పులను గమనించవచ్చు.



ఎల్-బ్యాండ్ రాడార్ ఫ్రీక్వెన్సీలో మైక్రోవేవ్ తరంగాలు ఎక్కువ వేవ్‌లెంగ్త్‌తో ప్రసరిస్తాయి. అరణ్యాలు, ఎడారులు, మంచు ఖండాల్లో భూమిని చిత్రీకరించగలవు. ఇక ఎస్-బ్యాండ్ రాడార్‌లో తక్కువ వేవ్‌లెంగ్త్‌తో తరంగాలు ప్రసరిస్తాయి. ఇవి పంట పొలాలు, నీటి వనరులు వంటి వాటిని చిత్రీకరించగలవు. ఈ ఉపగ్రహం రోజుకు 80 టీబీ డేటాను సృష్టించగలదు. గతంలో ఇస్రో, నాసా ఏజెన్సీలు ప్రయోగించిన ఏ ఎర్త్ శాటిలైట్లూ ఇంత డేటాను అందించలేదు. ఈ డేటాను క్లౌడ్‌లో భద్రపర్చి పంపిణీ చేస్తారు. నైసార్ రాడార్లు ప్రతి 12 రోజులకు రెండుసార్లు భూమి మొత్తాన్ని కవర్ చేస్తాయి.

**భారత్-అమెరికా బంధానికి చిహ్నం**
ఇస్రో-నాసా కలిసి ప్రయోగిస్తున్న తొలి ఉపగ్రహం ఇదే. భారత్ అమెరికా అంతరిక్ష సహకారంలో దీనిని తొలి అడుగుగా భావిస్తున్నారు. ఇప్పటికే యాక్సిమ్ మిషన్ కింద భారత వ్యోమగామి శుభాంశు శుక్లాను అమెరికా అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా నైసార్ భవిష్యత్తులో ఇచ్చే సమాచారంతో పంటలు, ప్రకృతి విపత్తులు, భూకంపాలు, హరికేన్లను అంచనావేసి.. వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధం కావచ్చు. దీని డేటా ఆధారంగా ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంటుందని నాసా వెబ్‌సైట్ పేర్కొంది. భూమి లోపల జరిగే మార్పులను అంచనా వేసి.. సిద్ధం కావచ్చు.

# పహల్గాం దాడిలో లష్కరే తొయిబా హస్తం

## జాతీయ భద్రత అనేది కాంగ్రెస్ ప్రాధాన్యం కాదు

### కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, నేషనల్ బ్యూరోః పహల్గాం దాడిలో లష్కరే తొయిబా హస్తం ఉందని.. 'ఆపరేషన్ మహాదేవ్'లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదులతో ఈ విషయం స్పష్టంగా తెలిసిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను మట్టుబెట్టాలని ప్రజలు కోరుకున్నారని, అందుకు తగినట్లుగానే భద్రతా దళాలు వారి తలపై తూటాలు పేల్చాయన్నారు. ఆపరేషన్ సిందూర్ పై రాజ్యసభలో మాట్లాడిన అమిత్ షా.. మతానికి సంబంధించిన వివరాలు అడుగుతూ మహిళలు, చిన్నారుల ముందే ఉగ్రవాదులు అత్యంత అనాగరిక చర్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ భద్రత అనేది కాంగ్రెస్ ప్రాధాన్యం కాదని, రాజకీయాలు చేయడమేనని అమిత్ షా విమర్శించారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు ఆ పార్టీ పాల్పడుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ మనస్తత్వాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పాయన్నారు. ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్' పేరుపైనా కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. మొఘల్ సామ్రాజ్యంపై శివాజీ మహారాజ్ పోరాడుతున్నప్పుడు ఆ యుద్ధం పేరు కూడా 'హర హర మహాదేవ్' అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పీవోకేను పాకిస్థాన్‌కు అప్పగించిందని, బీజేపీ ప్రభుత్వం మాత్రం తిరిగి దానిని స్వాధీనం చేసుకుంటుదని ధీమా వ్యక్తం చేశారు.ఉగ్రవాదులపై దాడి చేసిన సమయంపై వచ్చిన సందేహాలను అమిత్ షా నివృత్తి చేశారు. సీఆర్పీఎఫ్, ఆర్మీ,జమ్మూ పోలీసులు పర్వత ప్రాంతాల్లోఉంటూ డ్రోన్లతో పంపించిన ఆహారాన్ని తీసుకున్నారని వివరించారు. ఇలా అత్యంత ప్రతికూల వాతావరణంలో భద్రతా దళాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టి.. ముష్కరులను మట్టుబెట్టాయని చెప్పారు.



# వెట్టిచాకిరీ విముక్తి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు..

**దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరం**

**వెట్టిచాకిరీ, అక్రమ రవాణా ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్? మంత్రి వివేక్ వెంకటస్వామి**




మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3,500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరీ విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డిని కోరుతానని మంత్రి వివేక్ పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరీ విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత రంగ కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం అమీర్‌పేట్ సెస్‌లో జరిగింది. కార్మిక శాఖ అదనపు కమిషనర్ ఈ.గంగాధర్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్? వెంకటస్వామి ఈ సందర్భంగా వెట్టిచాకిరీ, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్? 8069 434343 ను ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని పేర్కొన్నారు. ఇకనుంచి ఏటా ఫిబ్రవరి 9న వెట్టి చాకిరీ విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరీ మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు.విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తెదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కార్మిక శాఖ అదనపు కమిషనర్ ఈ. గంగాధర్ హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200 కు పైగా వెట్టి చాకిరీ విముక్తి కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారు ఎదుర్కొన్న బాధల గురించి వివరించగా, ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగా నికి గురయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటుందని అమల అక్కినేని హామీ ఇచ్చారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు..

## బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, హైదరాబాద్: వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, బీజేపీ తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని బీజేపీ నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.



# రూ. 382.5 కోట్లతో జోగులాంబ ఆలయం సమూల అభివృద్ధి

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం



జోగులాంబ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంవిశ్వంభర, హైదరాబాద్: అలంపూర్ జోగులాంబ టెంపుల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జోగులాంబ ఆలయ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకటరావు, తెలంగాణ ధార్మిక్ అడ్వైజర్ గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... జోగులాంబ ఆలయాల అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు వివరించారు. కృష్ణ – తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో జోగులాంబ శక్తి పీఠం ఉందని... ఈ టెంపుల్ ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో భక్తులు, సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలోనే వచ్చినా... ఆ మేరకు నిర్మాణ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.మూడు విడతల్లో అభివృద్ధి చేస్తున్నామని, మొత్తం రూ. 382.5 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్టు వివరించారు.

# ఆగస్టు 4న నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమి పూజ

## - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



విశ్వంభర, హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం సంబంధిత అధికారులు,కన్సల్టెన్సీ తో మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయంలో నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ, మినిస్టర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం పై మంత్రి సమీక్ష నిర్వహించారు.ఆగస్టు 4న ఉదయం నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ ఉంటుందని,అదే రోజు ఇటీవల నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను మంత్రి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. 22 ఎకరాల్లో 5,36,194 స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో సుమారు 200 కోట్ల అంచనాతో అధునాతన హంగులతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. అకాడమీ బిల్డింగ్స్,స్టాఫ్ బిల్డింగ్స్, ప్లే గ్రౌండ్, థియేటర్,విద్యార్థులకు స్కిల్ డెవల్మపెంట్ లాంటి బ్లాకులు ప్రత్యేకంగా ఉండనున్నాయన్నారు.భూమి పూజ అయిన తర్వాత ఎక్కడ రాజీ పడకుండా..నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 18నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ పేద విద్యార్థులకు కార్పోరేట్ కు దీటుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను,వరల్డ్ క్లాస్ స్కిల్స్ ను అందించే రెడెన్షియల్ స్కూల్ అందుబాటులోకి వస్తే వారి జీవన శైలిలో గణనీయమైన మార్పు వస్తుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఈ)రెసిడెన్షియల్ స్కూల్ వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక చొరవతో మనసు పెట్టి పనిచేయాలని చెప్పారు.నల్గొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమీక్షలో ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్,కన్సల్టెన్సీ ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం.. మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు

## నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



విశ్వంభర, నేలకొండపల్లి : కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించామని మంత్రి తెలిపారు. గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులు 10 ఏళ్లలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు.

# బీఈడీ అభ్యర్థుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

విశ్వంభర, యాదగిరిగుట్ట: 'స్కూల్ అసిస్టెంట్ పోస్టుల డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటాలో బీఈడీ అభ్యర్థులకు కేవలం 30 శాతం ఇస్తూ ఎస్జీటీలకు 70 శాతం ప్రమోషన్స్ ఇవ్వడాన్ని నిరసిస్తూ.. తమకు కనీసం 80 శాంతం తగ్గకుండా కోటా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం మహా పాదయాత్ర నిర్వహించ తలపెట్టింది.ఈ మహా పాదయాత్ర ఆదివారం ఆగస్టు 3 నుంచి గురువారం 7 వరకు ఉంటుంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి హైదరాబాద్ లోని ఎస్సీఆర్టీవిద్యా కమిషన్) వరకు పాదయాత్ర కొనసాగుతుంది. రాష్ట్రంలోని అభ్యర్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయడంలో భాగస్వామ్యమవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు తలారి గణేష్ విజ్ఞప్తి చేశారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో 10,000 పోస్టుల నోటిఫికేషన్ వచ్చే అవకాశమున్నందున మన పోస్టుల కోసం మనం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# నకిలీ వే బిల్లులతో కేషన్ ఇండస్ట్రీస్ రూ.100 కోట్ల జీఎస్టీ మోసం




విశ్వంభర, హైదరాబాద్: నగరంలోని కేషన్ ఇండస్ట్రీస్ భారీ జీఎస్టీ మోసానికి పాల్పడింది. ఆ కంపెనీ రూ.100కోట్లకుపైగా మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. బుధవారం ఆ పరిశ్రమ గోదాముల్లో వాణిజ్య పన్నులశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఈ కంపెనీ కాపర్ వస్తువులు తరలించకుండానే నకిలీ వే బిల్లులు సృష్టించినట్లు గుర్తించారు. ఖాళీ వాహనాలను తెలంగాణ–మహారాష్ట్ర మధ్య నడిపించినట్లు, డాక్యుమెంట్లలో భారీగా సరుకుల రవాణా జరిగిందని చూపినట్లు తనిఖీల్లో తేలింది. ఈ నకిలీ బిల్లులతో రూ.33.20 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు జీఎస్టీ అధికారులు తెలిపారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

## - మంత్రి సీతక్క



విశ్వంభర, హైదరాబాద్: మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాదు రెడ్ హిల్స్ లోని ఫ్యాప్సీ భవనంలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజ్వల ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయ తీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ప్రజల ఫౌండేషన్ చైర్మన్ సునీత కృష్ణన్ కు అభినందీస్తూ, సునీత కృష్ణ న్ 32 వేల మంది అమ్మాయిలు మహిళలని వ్యభిచార కుపం నుంచి విముక్తి కల్పించారని, ఆమె బాటలో అమ్మాయిలు మహిళల కోసం పనిచేస్తున్న ఆరుగురు ప్రముఖులనూ అభినందిస్తూ, మానవ అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉంటుంది ఆ ముఠా గురించి మాట్లాడాలంటే సామాన్యులు భయపడ తారు .అలాంటిది ప్రాణాలకు తెగించి మానవ అక్రమ ముఠా పై పోరాటం చేస్తున్న ప్రజల అందరికీ స్ఫూర్తిదాయకం మహిళల శరీరాలతో వ్యాపారం చేసి దుర్మార్గులు సమాజంలో ఉన్నారు వీళ్ళతో వ్యాపారం చేసి ఆస్తులు కూడ పెట్టే వారికి తల్లి అక్కా చెల్లెలు లేరా? ఇంట్లో మహిళలను పెట్టుకుని, ఇతర మహిళలతో వ్యాపారాలు చేయడం సిగ్గుచేటు. మహిళా భద్రత కోసం మా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. మహిళల్లో ఉండే పేదరికం నిర్మూలించేందుకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టాం వేల కోట్ల మేర బ్యాంకులో నుంచి రుణ సదుపాయం కల్పించాము. వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుంది . మహిళా సంఘ సభ్యురాళ్లకి 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా అమలు చేస్తున్నాం .మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదు , అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోంది. మానవ అక్రమ రవాణాపై సమిష్టి పోరాటం చేయడం ద్వారా ఆ భూతాన్ని అంతం చేయవచ్చని, అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తాం . శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళల పై నేరాలను అరికట్టవచ్చని , మానవ అక్రమ రవాణా అరికట్టడం సామాజిక బాధ్యతగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. మానవ అక్రమ రవాణా పై పోరాడుతున్న ప్రము ఖులను సన్మానించిన మంత్రి సీతక్క.తెలంగాణ స్టేట్ సర్వీస్ అథారిటీ నెంబర్ సెక్రెటరీ పంచాక్షరి, అడిషనల్ డీ.జి. మహేష్ భగవత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సాయమే కాదు సరైన మార్గదర్శనం ద్వారా కూడా మార్పు తేవొచ్చు

**- సమాజంలో ఒంటరిగా అభివృద్ధి చెందలేం- సమష్టిగా అడుగు ముందుకేస్తేనే సానుకూల ఫలితం- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



విశ్వంభర, హైదరాబాద్: "సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సాయం చేయడమే కాదు. మన చుట్టూ ఉండే వారి అవసరాలను అర్థం చేసుకోవడం, వారికి మద్దతు ఇవ్వడం, సరైన మార్గదర్శనం చేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడం" అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మానవ జీవితంలో సమాజమే కీలకమని, ఒంటరిగా కాకుండా సామూహికంగానే అభివృద్ధి చెందగలమన్నారు. బుధవారం గౌలిదొడ్డిలోని బ్రాహ్మణ సదనం లో సెంటర్ ఫర్ బ్రాహ్మిణ్ ఎక్స్ లెన్స్(సీబీఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "సమాజానికి మనం ఎంత ఇస్తే, అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుంది. అది ధనం రూపంలో కాకపోయినా, ఆత్మ సంతృప్తి రూపంలో, ఆశీర్వాదాల రూపంలో తిరిగి వస్తుంది. ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం నాకు ఎల్లప్పుడూ సంతృప్తినిచ్చే అంశం" అని చెప్పారు. "ఒక్కరిగా మనమేం సాధించలేం. అదే సమష్టిగా అడుగు ముందుకేస్తే అసాధ్యం అంటూ ఏదీ ఉండదు. వర్తమానంలో సమాజం పట్ల మన బాధ్యతలు ఏమిటి, భవిష్యత్తుకు ఎలా మార్గదర్శనం చేయగలమో తెలుసుకొని ఆ దిశగా పని చేయాల్సిన అవసరం మనందరిపై ఉంది" అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. "బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో కొందరూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ సంస్థ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయించాం. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇస్తాం. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బ్రాహ్మణుల సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేస్తున్నా" అని వివరించారు. "విద్యా, ఉపాధి రంగంలో బ్రాహ్మణ యువతను అత్యున్నత స్థాయికి చేరేలా మార్గ నిర్దేశం చేస్తున్న సీబీఈ సేవలు స్ఫూర్తిదాయకం. ఈ సంస్థ ద్వారా సమాజం కోసం తమ వంతుగా పాటు పడుతున్న రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతాధికారులు, ఇతర నిపుణుల కృషి అనిర్వచనీయం. ఈ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సహకారంతో ఈ సంస్థ ద్వారా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. సీబీఈ ద్వారా సివిల్స్ కోసం సిద్ధమవుతున్న అయిదు మంది అభ్యర్థుల బాధ్యతను స్వీకరించేందుకు ముందుకొచ్చిన ప్రణీత్ కన్ స్ట్రక్షన్స్ అధినేత నరేందర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వాణీ దేవి, పురాణం సతీష్ కుమార్, వాలంటే టెక్నాలజీస్ సీఈవో, కో ఫౌండర్ విజయ్ వొద్దిరాజు, ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఎస్ రావు, వేణుగోపాల చారి, ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఐవైఆర్ కృష్ణారావు, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలోనే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి




విశ్వంభర, నకిరేకల్: విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా కృషి చేసినప్పుడే విజయం సాధించగలమని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. తాటికలు ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గోల్డ్ వారు నిర్వహించిన యువ వికాసం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు లయన్స్ క్లబ్ సేవలు ఎంతో అభినందనీయం అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గోల్డ్ అధ్యక్షులు లయన్ దాసోజు శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులందరికీ డైరీలు పెన్నులు అందజేశారు. మోటివేషనల్ స్పీకర్ కోట్ల సాయికిరణ్ వ్యక్తిత్వ వికాసం పై, కెరీర్ గైడెన్స్ పై శిక్షణ ఇచ్చారు. క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, దేశభక్తిని కలిగి ఉండడం వంటి లక్షణాలు ఉత్తమ పౌరుడుగా ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చొక్కళ్ళ రవీంద్రాచారి, ఎద్దు శ్రీనివాస్, కన్నెగంటి శ్రవణ్, ఉపాధ్యాయులు పందుగ తిరుమలయ్య మోసంగి హరీష్చంద్ర, మార్త రాములు, డా. సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో శ్రీవాణి టికెట్లపై దర్శనం.. ఏ రోజుకు ఆ రోజే

విశ్వంభర, తిరుమల: శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో టీటీడీ మార్పులు చేసింది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి టీటీడీ వీలు కల్పించనుంది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు.. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్–1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటుంది. నవంబర్ 1వ తేదీ నుంచి తితిదే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని టీటీడీ అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: వినోద్ కుమార్



విశ్వంభర, హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని భారత రాష్ట్ర సమితి మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ప్రధాని మోడీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అనుకుంటే గంటలోపు బిల్లుకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. శాసనసభ, మండలి బిల్లు ఆమోదించిన అంశంపైనే ఆర్డినెన్స్ సాధ్యం కాదని.. కాంగ్రెస్, భాజపాలు బీసీలను ఎందుకు మోసం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, చట్టసవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేరిస్తేనే న్యాయపరమైన రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రైవేట్ బిల్లు పెట్టొచ్చు కదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అడగరు, మోడీ చేయరు, అన్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 243డీలోని సీ క్లాజ్‌కు సవరణ చేసినా కూడా బీసీ రిజర్వేషన్లు సాధ్యమవుతుందని వినోద్ తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉండి ధర్నాలు అంటూ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని, రాహుల్ గాంధీతో కలిసి వెళ్లి మోదీని అడగాలని సీఎం రేవంత్‌కు సూచించారు. భాజపాకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ హయాంలో ఆమోదించిన, రేవంత్ రెడ్డి హయాంలో ఆమోదించిన బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# ఏది నిజమో? ఏది అబద్ధమో..? ప్రపంచానికి స్పష్టంగా తెలియాలి



ప్రతిసారీ అదే మాట. అబద్ధమో? నిజమో? తెలియదు గాని, ఆ మాటలో మాత్రం ఎలాంటి తడబాటూ, తొట్రుపాటు లేకుండా కుండ బద్దలు కొట్టినట్లుగా అదే సంగతిని మళ్ళీ చెప్పారు. సూటిగా, స్పష్టంగా, ధైర్యంగా, నమ్మశక్యంగా అదే మాట. ఇండియా– పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే నిలిపివేశానని ట్రంప్ దొరవారు అదే మాటను మరోమారు ప్రకటించి పడేశారు.ఇలా ఆయన చెప్పడం ఇది 29 వ మారు. పెహెల్గాంలో 26 మంది అమాయక టూరిష్టులను టెర్రరిస్టులు అన్యాయంగా, క్రూరంగా చంపి వేసిన తరువాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం,అది యుద్దానికి దారి తీయడం అందరికీ తెలిసిన సంగతే.”ఆపరేషన్ సిందూర్” పేరిట పాకిస్థాన్ పై ఇండియా దాడి చేయడం, అది12 వ రోజున నిలిచిపోవడంతో మూర? మూక, యుద్ధ పిపాసులు మినహా చాలా మంది ఊపిరి పీల్చుకున్నారు. ఆ యుద్ధాన్ని తానే నిలిపి వేసినట్లు ట్రంప్ దొరవారు నాడు ప్రకటించారు. అది నిజమేనేమో అనే అభిప్రాయం నాటి పరిస్థితుల్లో చాలా మందికి అనిపించింది. దానిపై అప్పుడు ఇండియా నోరు విప్పలేదు. దీంతో పెద్దన్న ట్రంప్ గారు రెచ్చి పోయారు. అలా వరుసగా ప్రకటిస్తూనే పోయారు. అలా ఆయన ఇప్పటి వరకూ 28 మార్లు ప్రకటించారు. మొన్న 29 వ మారు కూడా అదే మాటను మళ్ళీ ప్రకటించారు. సరిగ్గా ఆయన ఈ మాట చెబుతున్న సమయానికి భారత పార్లమెంటులో “ఆపరేషన్ సిందూర్” పై, ట్రంప్ వ్యాఖ్యలపై చాలా వాడి,వేడి చర్చ జరుగుతున్నది.

యుద్ధం నిలిపివేయడంలో మూడవ దేశం పాత్ర, ప్రేమేయం లేదని భారత్ చాలా మార్లు ప్రకటించింది.

అయినా ఇండియా ప్రభుత్వ మాటను ఆయన ఏ మాత్రం పట్టించుకోకుండా తన “ప్రత్యేక ధోరణి”లో తానే యుద్ధాన్ని నిలిపివేశానని లేకుంటే ఎంతో విధ్వంసం జరిగి ఉండేదని చెబుతూ పోతున్నారు.

దీనిపై మీడియా, సోషల్ మీడియా, పౌర సమాజంలో విస్తృత చర్చ కొనసాగింది. ఇంకా కొనసాగుతూనే ఉన్నది. యుద్ధం ఆగిపోవడంలో మూడో శక్తి దేశం ప్రేమేయం లేదని భారత ప్రభుత్వం చెప్పింది కానీ ట్రంప్ మాటను ఎక్కడా ప్రస్తావించలేదు. ట్రంప్ స్నేహితుడిగా విస్తృత ప్రచారం పొందిన భారత ప్రధాని మాత్రం ఇంత వరకూ ట్రంప్ దొరవారి మాటను ఇంత వరకూ నేరుగా ఏ వేదికపై కూడా ఖండించలేదు. ఏమిటీ దీని అర్థం?ట్రంప్ మాటను భారత ప్రధాని స్పష్టంగా ఖండించడం లేదెందుకు?అది నిజం కాదని చెప్పడానికి ఇబ్బంది ఏమిటి?అంత ఇబ్బంది, అశక్తత ఏమిటో ?ఎందుకో ?ఏమిటీ ఆ కారణం? నిస్సహాయతనా ? అశక్తతనా ?లొంగుబాటు అని భావించాలా ? భారత్ సార్వభౌమ దేశం కాదా ఏమిటి ?ఏది నిజమో? ఏది అబద్ధమో? భారత ప్రజలకు తెలియాలి కదా? ఇండియా అమెరికాకు సామంత రాజ్యమా ఏమిటి?ఇలాంటి అనేక ప్రశ్నలు వ్యక్తం కావడం చాలా సహజం కదా.ప్రతిపక్షాల సంగతి కొంతసేపు పక్కన బెడదాము. దేశ ప్రజలకైతే నిజానిజాలను వివరించవలసిన బాధ్యత ప్రభుత్వాధినేతదే కదా. అంతర్జాతీయ సమాజానికి కూడా ఆ నిజానిజాలు తెలియాలి కదా. వాటిని దేశాధినేత ప్రకటించడం ద్వారా వెలుపలి ఏ శక్తి ఒత్తిడికీ దేశం లొంగి పోలేదని, పోదని సర్వ స్వతంత్ర సార్వభౌమ దేశం ఇండియా అని ప్రకటించాలి కదా. అలా చెప్పడం ద్వారా తానే కాబోయే “విశ్వ గురువు”ను అని గర్వంగా ప్రకటించవచ్చును కదా. అలా చెప్పగలిగే ఇంతకు మించిన మంచి సందర్భం ఇంకేముంటుది?ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిన అనివార్యమైన బాధ్యత దేశాధినేతదే అవుతుంది. ఇండియా ఆ మాటను స్పష్టంగా చెప్పని పక్షంలో అంతర్జాతీయ సమాజానికి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం, ప్రమాదం ఉంటుంది కదా.




ఈ ప్రశ్నలకు ఇప్పట్లో జవాబులు లభించే అవకాశాలు మాత్రం ఉన్నట్లుగా ఏమాత్రం కనిపించడం లేదు.

# మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం...

## ప్రధానమంత్రి ప్రణామ్ పుడమికి పునరుజ్జీవనం ఇచ్చేనా?



వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది ,మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే ప్రధానమంత్రి ప్రణామ్ పథకం. 2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని పూర్తి రూపం ప్రమోషన్ ఆఫ్ ఆల్టర్నేట్ న్యూట్రియెంట్స్ ఫర్ అగ్రికల్చర్ మేనేజ్మెంట్ . ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలుగారసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం. సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం.నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలపై దృష్టిపెడుతోంది

గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు,దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరువుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది.

**బహుమతి విధానమే ప్రత్యేకత..**

ఈ పథకంలో ముఖ్యమైన అంశం ఇన్సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్గా ఇస్తుంది అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి,30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు.అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి.

**ఇప్పటి వరకు పురోగతి ఎలా ఉంది?**

2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రణామ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500/ టన్నుకు ప్రోత్సాహకం. 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి. యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు.

**పథకం అమలులో సవాళ్లు?**

ప్రనామ్ పథకం లక్ష్యాలు మంచి ఉద్దేశంతో రూపుదిద్దుకున్నవే. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా?బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా?అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా?ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు.

**ఈ పథకం విజయవంతం కావాలంటే..**

రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి,రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి.రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజెక్టులు ఏర్పడాలి.ఐ ఫ్ ఎం స్, ఈ – ఫ్ ఎం స్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి.రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూనివర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి ఈ పథకం సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుంది.

ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి స oకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది ,భూమి షా భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది.మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు.



జి. అజయ్ కుమార్
వ్యవసాయ నిపుణులు

# బహుముఖ ప్రజ్ఞాశాలి రఘువీర్ ప్రతాప్

జీవితంలో కొన్ని పరిచయాలు తక్కువ కాలమైన ఎన్నో ఏళ్ల అనుబంధాన్ని కలిగిస్తాయి.నా జీవితా అనుభవంలో ఎస్వీ రఘువీర్ ప్రతాప్ పరిచయం అలాంటిదే! ఆయన పరిచయం కేవలం రెండు సంవత్సరాలే అయినా నాకు 20 సంవత్సరాల అనుబంధాన్ని కలిగించింది. స్నేహశీలి, నిగర్వి ,నిరాడంబరుడు, ధర్మకేతనం సాహితీ సంస్థ నిర్వాహకుడు, నిరంతర సాహితీ పిపాసి ఆయన రఘువీర్ ప్రతాప్.ఒకప్పుడు హైదరాబాదు నారాయణగూడ లోని ఓ టీ స్టాల్ వద్ద డాక్టర్ సి నారాయణరెడ్డి గారు, దాశరధి గారు, డి .రామలింగం, నెల్లూరు కేశవస్వామి,గూడూరి సీతారాం లాంటి ఉద్దండ పండితులందరూ కలిసి సాహితి చర్చలు చేసేవారట అలాంటి వాతావరణమే మా నల్లగొండ లోని ఎన్ జి కళాశాలలో జరుగుతుంది. దానికి నడక మిత్రుల సమూహం (వాకర్స్ వాట్సప్ గ్రూప్) అనిపేరు. అది పేరుకు వాకర్స్ గ్రూపే గాని నడక కంటే సాహిత్య కార్యక్రమాలకి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చామంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే వాకర్స్ గ్రూప్ అధ్యక్షులుగా రఘువీర్ ప్రతాప్ ఉండడమే దానికి కారణమని తడబడకుండా చెప్పవచ్చు. ఈ గ్రూపులో విభిన్న రంగాలకు చెందిన ,నిష్ణాతులు, పండితులు ఉన్నారు. రామన్నపేట డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య , విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు దాసొజు శ్రీనివాస్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసోజు జ్ఞానేశ్వరాచారి , సిలివేరు కళాపీఠం అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి , చొల్లెటి నరసింహాచారి, డాక్టర్ తోట నరసింహచారి , లక్ష్మణ చారి , దేవదానం పాల్గొని ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించా . రఘువీర్ ప్రతాప్తో పరిచయం ఎవరినైనా సాహిత్య లోకానికి పరిచయం చేస్తుంది ఉదాహరణకు మనకు ఒక సినీనటుడుగా పరిచయమున్న రంగనాథ్ లాంటి వారి చేతకూడా రచనలు రాయించి సాహిత్య లోకానికి పరిచయం చేసారు. ఇది కేవలం మచ్చు తునక మాత్రమే మా నాన్న “దాసోజు విశ్వ విజ్ఞానా చారి” పేరు మీద విశ్వం ఫౌండేషన్ అని ఒక సంస్థను ఏర్పాటు చేసి దానిలో భాగంగా నాలుగు కవి యాత్రలు నిర్వహించాము ప్రతి యాత్రలో ఏ ఊరికి వెళ్లినా సార్ కు పరిచయమున్న కవులు కళాకారులు మమ్మల్ని అక్కడనుండి కదలనిచ్చేవారు కారు. ఆయన మాతో ప్రయాణించడం ఎన్నో అనుభవాలను ఎన్నో పరిచయాలను పెంచిందంటే అతిశయోక్తి కాదు. మీతో ఇలాంటి కవి యాత్రలు ఇంకా చాలా చేయాలని ఆశిస్తున్నాం.

రఘువీర్ సార్ గారి రచనల విషయానికొస్తే 20 దాకా పుస్తకాలు వచ్చాయి. అతడి రచనల పైనే ఒకరు పరిశోధన చేస్తున్నారంటే ఆ రచనల గొప్పతనం ఏందో తెలుసుకోవచ్చు. అతడు గజల్స్ ,నవల, కథ,వ్యాసం,ఇలాంటి అన్ని ప్రక్రియల్లో తనకలాన్ని రుచి చూపించాడు. అతని రాసిన కథల్లో అతని జీవిత అనుభవాలను మేలవించి రాసిన కథలు ఎన్నో ఉన్నాయి. అందులో బాగా చెప్పుకోదగ్గది అమ్మంటే ఈ కథ జనంలోకి ఎలా వెళ్లిందంటే అతను ఒక సందర్భంలో ఒకరింటికి వెళ్లారట అమ్మంటే కథ చదివిన ఒక పెద్దావిడ కథలోని కథానాయకుడు రఘువీర్ ఏమో అని అనుకోని,”బాధపడకు నాయనా అమ్మగా నేనున్నా” అని ఓదార్చిందట. అంటే ఆ కథ చదివి ఆమె ఎంత తన్మయత్వం చెందిందో తెలుస్తుంది. ఇక గజల్స్ ప్రక్రియకు వస్తే ,గజల్స్ అనేది ఉర్దూ సాహిత్యం నుంచి వచ్చినా తెలుగులో బాగా ఒదిగిపోయింది. దాశరధి, డాక్టర్ సినారాయణ రెడ్డి గారు లాంటివాళ్ళు గజల్స్ ప్రాణం పోసినా, రఘువీర్ సార్ గారి గజల్ చదువుతుంటే మన ఊహాలోకంలో తీరిపోవాల్సిందే! ఇతని రచనలకు ఎన్నో అవార్డులు దాసోహమయ్యాయి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం విశిష్ట సేవ పురస్కారం దక్కింది. రఘువీర్ సార్ అటవీ శాఖలో ఉద్యోగం చేసినా ? ప్రవృత్తి మాత్రం రచన వ్యాసంగమే! అది తెలుగు సాహిత్య లోకానికి వరం అని చెప్పవచ్చు. పదవి విరమణ వృత్తి కే గానే ప్రవృత్తి కాదు అందుకే రఘువీర్ ప్రతాప్ పదవి విరమణ చేస్తున్నారంటే బాధగా ఉన్నా మరో రకంగా సంతోషాన్ని ఇస్తుంది. ఎందుకంటే ఈ స్నేహానికి తెలుగు సాహిత్యానికి ఎక్కువ సమయం ఇవ్వగలరని..



దాసోజు రవికుమార్
నల్లగొండ, ఫోన్: 9966196922

# మానవ స్వభావంలో దాగి ఉన్న అలవిమాలిన క్రౌర్యం

**క్రౌర్యం..ఇదొక స్వభావం.**

**ఇది జంతు స్వభావం అని అంటూ ఉంటాం.**

**అనుకుంటూ ఉంటాం.** పులి,సింహం, తోడేలు,నక్క ,కుక్క లాంటి అనేక జంతువులు వాటి పొట్ట నింపుకోవడానికి మాత్రమే వేటాడడంలో భాగంగా క్రౌర్యాన్ని ప్రదర్శిస్తాయి కదా.దానిని మనం క్రౌర్యం అని అంటుంటాం. కాని అది వాటి ఆహారం పొందే అనివార్యమైన మార్గం మాత్రమే అవుతుంది.అలా వాటిని క్రూర జంతువులు అని పిలవడం అన్యాయమే అవుతుంది.కానీ మనిషిలో కూడా ఈ స్వభావం చాలా అతిగా,విపరీతంగా కనిపిస్తున్నది. క్రౌర్యం అనే స్వభావాన్నివిశ్లేషించడానికి ,నిర్ధారించడానికి మానసిక శాస్త్రాన్ని బాగా అవగాహన చేసుకోవాలి.జరిగిన పరిణామాన్ని అర్థం చేసుకొని సమగ్రంగా విశ్లేషించాలి.అది సాధారణమైన విషయమేమీ కాదు.ఈ మానసిక శాస్త్రాన్ని పక్కన బెడితే...మానవ సమాజ చరిత్రను,మన చుట్టూ జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అంతా క్రౌర్యమే.క్రౌర్యం మాత్రమే కనిపిస్తున్నది. ఇదేమిటి?ఇలా జరుగుతున్నదేమిటి?ఇది మనిషి స్వభావం కాదు కదా.అని అనిపించడం సహజం కదా.కానీ పరిస్థితులు అలా లేవు కదా.మరి అలా ఎలా జరుగుతున్నది? ఈ క్రూర స్వభావమే వ్యవస్థలన్నిటినీ కూల్చివేస్తూ, సంపదపై ఆధిపత్యం చేస్తూ,కొందరిపై ద్వేషాన్ని ప్రదర్శిస్తూ, విధ్వంసం సృష్టిస్తూ, భయ పెడుతూ,బెదిరిస్తూ కర్ర పెత్తనం చేస్తున్న తీరును చూస్తుంటే ఇదే మనిషి అసలైన స్వభావవేమో అని అనిపిస్తున్నది కదా.మనిషిలో కూడా క్రౌర్యం సాధారణ లక్షణమేమో. సహజమేనేమో అని భావించవలసి వస్తున్నది.మన దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా క్రౌర్యానిదే రాజ్యంగా కనిపిస్తున్నది.రెండు ప్రపంచ యుద్ధాలు, అంతకు ముందు జరిగిన అనేక యుద్ధాలు, ఆరేడు దశాబ్దాలుగా అమెరికా పలు దేశాలపై చేసిన, చేయించిన అనేక యుద్ధాలు,తాజాగా ఉక్రెయిన్ పై రష్యా చేస్తున్న యుద్ధం,ప్రపంచంపై అమెరికా ఇంకా కొనసాగిస్తున్న ఆధిపత్య రాజకీయం.ఆ ఆధిపత్య స్థానం పొందడానికిచైనా చేస్తున్న వికృత యత్నాలను చూస్తుంటే.. ఫలితంగా ఇప్పటి వరకు అన్యాయంగా,అనవసరంగా అర్థాంతరంగా మరణించిన కోట్లాది అమాయకులు. అంటే..మానవ స్వభావంలో కూడా అలవిమాలిన క్రౌర్యం దాగి ఉందని, అది జంతు స్వభావం మాత్రమే కాదని మానవ స్వభావం కూడా అని అనిపిస్తున్నది.నిజానికి జంతువుల స్వభావాన్ని క్రౌర్యం అని పిలవడం సబబు కాదేమో.జంతువులు తమ ఉదర పోషణ కోసం, తద్వారా ప్రాణం నిలుపుకోవడానికి ఆహారం తినాలి. దాని కోసం ఏదో జంతువును వేటాడాలి.అలా వేటాడి తన పొట్ట నింపుకుంటే తప్ప అది తన మనుగడను సాగించలేదు కదా.ఈ స్థితిలో ఆ స్వభావాన్ని క్రౌర్యం అని పిలవవచ్చునా? సబబు కాదేమో అనిపిస్తున్నది కదా. మనిషికి అన్నీ ఉండి కూడా...

పరిసరాలు,వనరులు,మొత్తం సమాజంపై ఆధిపత్యం చేయాలనుకోవడం, దాని కోసం తానే సృష్టించుకున్న నియమాలు, విలువలు,సామాజిక పరిమితులు, మర్యాదలు,సంప్రదాయాలు, చట్టాలను తిరస్కరిస్తూ,కాలరాస్తూ ప్రవర్తించడాన్ని క్రౌర్యం అని కాకుండా ఇంకేమని పిలవాలి? అంటే మనిషే అసలైన, నిజమైన క్రూర జంతువు అని అనుకోవాలి.భావించాలి కదా.

ఈ స్థితిలో“మానవత్వం” అనే గొప్ప ఉదార గుణం మనిషికి అపాదిస్తూ కితాబు నివ్వడం, క్రూరమైనది అని జంతువును నిందించడం, కించపరచడం సబబు కాదేమో.ఏమంటారు?

– గందె గోవర్ధన్

# ఎఐ తో ముప్పు ఎక్కువే..?

## తక్కువ చేసి చూపిస్తున్న టెక్ కంపెనీలు పొంచి ఉన్న దుర్వినియోగ ప్రమాదాలు ఎఐ పితామహుడు జెఫ్రీ హింటన్

న్యూఢిల్లీ : కృత్రిమ మేధా (ఎఐ) ముప్పు ఎక్కువేనని ఎఐ పితామహుడు జెఫ్రీ హింటన్ అన్నారు. దీన్ని టెక్ దిగ్గజాలు తక్కువగా చేసి చూపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐతో తలెత్తే ప్రమాదాలను టెక్నాలజీ కంపెనీలు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కీలక శాస్త్రవేత్తలు ఎఐ ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నారని అభిప్రాయ పడ్డారు. డీప్మైండ్ సంస్థ సిఇఒ డెమిస్ హస్సాబిస్ వంటివారు ఈ ముప్పును అర్థం చేసుకొని, దానిని ఎదుర్కొనేందుకు పని చేయాలను కుంటున్నారన్నారు. తొలినాళ్లలో ఈ ప్రమాదాన్ని గుర్తించనందుకు తాను బాధపడుతున్నానని తెలిపారు. ఎఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవడం కంటే దాని దుర్వినియోగమే అత్యంత ప్రమాదకరమని హస్సాబిస్ అన్నారు.

ఒకవేళ అలా జరిగితే వినాశకర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వారికి వీటి యాక్సెస్ను పరిమితం చేయాలని హస్సాబిస్ సూచించారు. గూగుల్లో దశాబ్దం పాటు సేవలు అందించి



2023లో హింటన్ ఆ సంస్థను వీడారు. ఎఐని విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావడానికి గూగుల్ చేస్తోన్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆయన వెళ్లిపోయారని వచ్చిన ఆరోపణలు కొట్టిపారేశారు. అప్పటికి తన వయసు 75 ఏళ్లకు చేరడంతో ఆశించినమేర పని చేయలేకపోవడం వల్లే ఆ సంస్థ నుంచి బయటికి వచ్చానన్నారు. కాగా.. తాను ఎఐ ముప్పు గురించి ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడగలనని అన్నారు. ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్వర్క్లలో చేసిన కృషికి గానూ హింటన్కు 2024లో ఫిజిక్స్ విభాగంలో నోబెల్ వరించింది. ఆ రంగంలో దశాబ్దకాలం పాటు ఆయన చేసిన కృషి ఫలితమే ఇప్పుడు ఏఐ విప్లవానికి దోహదం చేసింది.



## రేషన్ కార్డుల పంపిణీ పారదర్శకంగా జరగాలి

**- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

**విశ్వంభర, హైదరాబాద్ :** రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రజలకు అనుకూలంగా, పారదర్శకంగా జరగాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం గోల్నాక క్యాంప్ ఆఫీసులో కాలేరు పౌర సరఫరాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డుల పంపిణీపై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల ఎంక్వైరీ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ అపర్ణ , పౌర సరఫరాల అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలను పరిశీలించిన ఎంపీడిఓ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, దుబ్బాక గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల ఎంపీడీఓ పరిశీలించి ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసువాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంట ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలి

**- గంధం సుమన్ మాదిగ**

**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాదు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకాక విద్యార్థులు ఇబ్బందులను పడుతున్నారని , ఇంటర్ డిగ్రీ పారామెడికల్ ఇతర ఉన్నత చదువులను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రభుదాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అజయ్ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ రాష్ట్ర నాయకులు యాదగిరి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బచ్చనగోని గాలయ్య



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చనగోని గాలయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ పార్టీ జిల్లా నాలుగవ మహాసభలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాలయ్య బుధవారం విలేకరులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ... జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచేలా పనిచేస్తానని వెల్లడించారు. తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్రమన వ్యాదులపై అవగాహన

**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్ సి నగర్ మదర్ థెరిసా కాలేజ్ అఫ్ ఫార్మసీ విద్యార్థులు సంక్రమణ వ్యాధులపై మర్పల్లి గూడ గ్రామంలో బుధవారం మలేరియ, డెంగ్యు, టైఫాయిడ్ వంటి వ్యాదుల వల్ల కలిగే ప్రమాదాలు, లక్షణాలు, నివారణ చర్యలపై విద్యార్థులు పిక్టోరియల్, ఫ్లెక్సిలు, కరపత్రాల సహాయంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ప్రిన్సిపల్ పి అరవింద రెడ్డి, రామ్ చందర్, జీనాథ్, రుహాయ్, రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ చిలుకూరు సాయిలు, మాజీ ఉప సర్పంచ్ నరేష్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది అని నిత్యం అప్రమత్తంగా ఉండాలి

○ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**విశ్వంభర, మహబూబాబాద్ :** కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అని నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి సబ్ సెంటర్ ల వారిగా సిబ్బంది షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను మందుల స్టోర్ గదిని, పరిసరాలను పరిశీలించి చికిత్స పొందుతున్న సిబ్బందితో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధ తో సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలో అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా సమర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను షెడ్యూల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు.

వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో భోజనం సిద్ధం చేసి పిల్లలకు అందించాలని సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. ప్రజలకు సర్టిఫికెట్లు ఇతర సేవలకు సంబంధించి సత్వరంగా వేగంగా సేవలు అందించాలని,తాసిల్దార్ కృష్ణవేణికి సూచించారు.



## వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం




○ జలపల్లి అధ్యక్షులు చంద్రుడు గుప్త

**విశ్వంభర, మీర్‌పేట్ :** ఆగస్టు 3వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమం ను విజయవంతం చేద్దాం అని జలపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చంద్రుడు గుప్తా అన్నారు. బుధవారం జల్ పల్లి లో ఇంటింటి పాంప్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలపల్లి నుండి ప్రతి వైశ్య కుటుంబం నుండి సభకు తరలి వెళ్దామన్నారు.

ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ తెరేట్పల్లి శ్రీనివాస్ గుప్తా,బాలాపూర్ మండల అధ్యక్షుడు నాల శ్రీనివాస్,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్ఆర్ మూర్తి,మేడిశెట్టి కృష్ణ,కూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలి

○ పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి
○ కలెక్టర్ పమేలా సత్పతి




**విశ్వంభర, కరీంనగర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఒకే ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ తో పాటు తరగతి గదులు కలియ తిరుగుతూ పరిసరాలు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు.

**ఎలక్ట్రానిక్ పరికరాలు మీ వద్ద ఉంచుకోవద్దు**

పాఠశాలలో వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను వెంటనే డీఈఓ కార్యాలయానికి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో వృథాగా పలు పరికరాలు, వస్తువులు ఉండటంతో అగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల తో పాటు ఆవరణ లను పరిశుభ్రత తప్పక పాటించాలని ఆదేశించారు. అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ పాటించాలన్నారు. మండలంలోని పాఠశాలలను పర్యవేక్షించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంఈఓ మోహన్ ను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం అక్కడే జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోహన్, తహసీల్దార్ నవీన్, తదితరులున్నారు.

## పోస్టుమార్టం గది ప్రారంభం ఎప్పుడు

○ ఏండ్లు గడుస్తున్నా ప్రారంభించని వైనం
○ పాలకుర్తిలో పారిశుద్ధం కొరవడిన ప్రభుత్వ దవాఖాన



**విశ్వంభర, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మించిన పోస్టుమార్టం గది ఏండ్లు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో పోస్టుమార్టం గదిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన పోస్టుమార్టం గది ఈ ప్రాంతంలో పాలకుర్తి పరిసర మండలాల ప్రజలకు అనుకూలంగా ఉండాలనే లక్ష్యంతో నిర్మించిన గది ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని పేర్కొన్నారు. ప్రజా పాలన పేరుతో పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే పోస్టుమార్టం గదిని ప్రారంభించి ప్రజలకు సేవలందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దావఖన ఉత్తర దిశలో నీటిమరుగు ఎప్పుడు ఏ కాలంలో నైనా తడి ఆరకుండా ఉంటుందని ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు చెట్లు చెదారాలు కూడా మరుగుతో నెలకొందని వారు తెలిపారు. ప్రజల ఇండ్ల చుట్టూ పరిశుభ్రత పర్యావరణం బాగుండాలని చెప్పే వైద్యులు ఆస్పత్రిలో పర్యావరణ లోపం రాహితంగా పరిశుభ్రంగా ఉండాల్సిన ఆసుపత్రిలో పర్యావరణ పరిశుభ్రతగా పాటించకపోవడం శోచనీయంగా ఉందన్నారు. ఆస్పత్రిలో పరిశుభ్రత కాపాడుటకు అధికారుల నిర్లక్ష్య కారణమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసం పెళ్లి నాగయ్య, ఎదునూరి మదార్, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభం

**విశ్వంభర, కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం నాడు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం శిక్షణలో భాగంగా అధికారులందరికీ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తారని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఈ ప్రాక్టీస్ కొనసాగుతుందని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలగందల్ ఫైరింగ్ రేంజ్ లో ఈ ప్రాక్టీస్ జరుగుతోంది. ఈ ఫైరింగ్ లో 0.9ఎంఎం పిస్టల్, ఏకే47 రైఫిల్ మరియు ఇతర ఫైర్ ఆర్మ్స్‌తో ప్రాక్టీస్ చేశారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని అధికారులందరూ ఈ శిక్షణలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారని ఆయన తెలిపారు.





## ఇవి చార్జింగ్ స్టేషన్ ప్రారంభం

**విశ్వంభర, చేవెళ్ల:** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నూతనంగా ఇవి చార్జింగ్ స్టేషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, హాజరైనారు ఇవి స్టేషన్ యజమానులను ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్లారి విజయభాస్కర్ రెడ్డి, బిజెపి యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, దేవర పాండురంగారెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు గుండన్నగారి వెంకటరెడ్డి, వెంకట్రామిరెడ్డి, అడ్వకేట్ కృష్ణ గౌడ్, ప్రవీణ్, ఇంద్రసేనారెడ్డి, పాగా వెంకటేష్, అభిలాష్, విష్ణు ,ఆనంద్, జయసింహ, శ్రీతం, శ్రీకాంత్, అఖిల్ కేసీఆర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్



**విశ్వంభర, నార్కెట్ పల్లి :** భారతీయ జనతా పార్టీ నార్కట్పల్లి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నార్కట్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మండల ఎన్నికల ప్రబారి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి విచ్చేసి, శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ దర్శనం చేసుకుని, తదనంతరం రేషన్ షాపులు సందర్శించి పీఎం మోడీ ఫోటో ప్రతి రేషన్ షాప్ లో పెట్టాలని కోరారు. అలాగే ఎస్టి కాలనీ సందర్శించి అక్కడి మహిళలతో మాట్లాడుతూ.. మన ప్రధాని మోడీ ప్రజలకు తండ్రిలాగా ఆలోచించి మన దేశాన్ని ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. అలాగే స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ పజ్జూరి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బిళ్ళకంటి శ్రీకాంత్, అక్కనపెల్లి సత్తయ్య, పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకుడు పాల్వాయి భాస్కరరావు, బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు మనుకుంట్ల గణేష్, వడ్డేగోని రామలింగం, మల్లెబోయిన రమేష్, నడింపల్లి పార్థసారథి, రామలింగం, మాజీ ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు ఉంగ్రాతి నవీన్ పాలకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాల్సిందే:టిపిటిఎఫ్

**విశ్వంభర, ఇనుగుర్తి:** ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాల్సిందేనని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ అన్నారు. ఫెడరేషన్ ఇనుగుర్తి మండల శాఖ సబ్ కమిటీ సమావేశము మండల శాఖ ప్రధాన కార్యదర్శి కదిర ప్రభాకర్ అధ్యక్షతన ఎంపీపీ ఎస్ చిన్న ముప్పారం లో బుధవారం జరిగింది.జరిగినది దీనికి ఆయన హాజరై హాజరై మాట్లాడుతూ.. సిపిఎస్ ఇంకెప్పుడు రద్దు చేసి ఓపిఎస్ ను అమలు అమలు చేస్తారన్నారు.పదవి విరమణ ద్వారా జిహెచ్ఎం స్కూల్ అసిస్టెంట్స్,పిఎస్ హెచ్ఎం పోస్టులు ఖాళీలుగా ఏర్పడ్డాయని విద్యాసంవత్సర ప్రారంభంలోనే వాటిని బదిలీలు, ప్రమోషన్ల ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలన్నారు. జీవో నెంబర్ 25 ను సవరించి 40 మంది విద్యార్థులున్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుని నియామకం చేపట్టి వాటిని కాపాడాలన్నారు. పిఆర్సి నివేదిక తెప్పించుకుని 2023 జూలై 1 నుండి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వి మల్లయ్య, శైలజ, సాగర్, రాజు, కోటేశ్వరరావు, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



### బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు

# ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

- రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయం
- జన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు




**విశ్వంభర, సూర్యాపేట**: సూర్యాపేట:బీసీలకు 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని,రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టరు ఊర రామ్మూర్తి యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ లోని మినీ ఫంక్షన్ హాల్ లో బుధవారం జన సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలతో పాటు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా కుల గణనతోపాటు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానించడం హర్షణీయమని తెలిపారు. ఈ రిజర్వేషన్లను ముస్లింలకు 10 శాతం వర్తిస్తాయనే సాకుతో బిజెపి పార్టీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించకుండా అడ్డుకోవడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో కూడా బిజెపి రథసారథులు వాజ్ పయ్, అద్వానీ, నేటి ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్లపై నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. మండల్ కమిషన్ కల్పించిన ఓబీసీలకు ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు కాకుండా నాటి నుంచి నేటి వరకు పాలకులు అడ్డుకోవడం శోచనీయమని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కూడా బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలంగాణ రాష్ట్రం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా కానీ బీసీల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి దాన్ని అమలు అయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పై ఒత్తిడి తెచ్చేలా ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, బహుజన మహాసభ నాయకులు వెంకట్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, జై భారత్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు సందీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు, యాదవ రాజ్యాధికార సాధన సమితి నాయకులు బడుగుల నాగార్జున్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోల కర్ణాకర్, జన సమితి విద్యార్థి సంఘం నాయకులు బొమ్మగాని వినయ్, జన సేవా సమితి నాయకులు మల్లేష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఉచిత కంటి పరీక్షలు

**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో సూర్యాపేట జిల్లా సమాచార హక్కు వికాస సమితి ఉపాధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను పేద ప్రజలకు అందించాలని గానుగబండ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని శరీరంలోని అన్ని భాగాల్లో కంటి చూపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కంటి చూపు మందగిస్తే ఒకరిపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 120 మందిని కంటి పరీక్ష నిర్వహించగా ఉచిత కంటి ఆపరేషన్ కొరకు పదిమందినీ సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

### నెల్లికుదురు శివాలయానికి

## హుస్సేన్ నాయక్ రూ.50వేల విరాళం



**విశ్వంభర, నెల్లికుదురు:** మానుకోట జిల్లా నెల్లికుదురు లోని చారిత్రక మహిమాన్విత శివాలయ పునరుద్ధరణకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రూ.50,000ల విరాళం అందించారు. సంబంధిత నగదును బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ ద్వారా బుధవారం స్థానిక ఆలయంలో శివాలయ అభివృద్ధి కమిటీకి, అర్చకులకు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పర్నె ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యుగంధర్, లక్ష్మణ్ ప్రకాష్, సురేష్, మోహన్ రావ, ప్రవీణ్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా అందజేత




**విశ్వంభర, తొర్రూరు** : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ జి బాబురావు పుట్టినరోజు సందర్భంగా ఊకల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అట్లాస్ పుస్తకాలు, పాఠశాలకు బీరువాను బుదారపు పద్మ శ్రీనివాస్ దంపతుల కుమారులు వంశీకృష్ణ వరుణ్ జన్మదినం సందర్భంగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఊకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపర్తి, ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అవసరమయ్యే బీరువాను పిల్లలకు అందించడం సేవా తరుణి క్లబ్ సేవ నిరతిని అభినందించారు. డిస్ట్రిక్ట జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద, క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, ట్రెజరర్ వేముల మంజుల, సాదుల అరుణ, ఉమాదేవి, సులోచన, అనురాధ, సంధ్య, వరలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు సంకూరి రాజు, సంధ్య, యాకయ్య, రామ్మూర్తి, విజయ కుమారి పాల్గొన్నారు.

## యూరియాపై ఆందోళన వద్దు : డీఏఓ




**విశ్వంభర, ఇనుగుర్తి:** సరిపడినంత యూరియా నిల్వలు ఉన్నాయని ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి అజ్మీర శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మానుకోట జిల్లా ఇనుగుర్తి లో ఆయన బుధవారం ఎంఏవో భూక్య మహేందర్ తో కలిసి ఎరువుల షాపులను తనిఖీ చేశారు. యూరియా నిలువలు పీఓఎస్ మిషన్ లో స్టాక్, భౌతిక స్టాక్ ఎంత ఉందో చూశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. కృత్రిమ కొరత సృష్టించకుండా అందుబాటులో ఉంటూ రైతులకు యూరియా అందించాలని డీలర్లను ఆదేశించారు. వారి వెంట ఏఈఓ భాస్కర్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**విశ్వంభర, కుత్బుల్లాపూర్** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 125 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్ నూతనంగా మహాదేవపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యం శ్రీరంగం చేతుల మిదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా ||. అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండీ లాయక్, సోమన్న శ్రీధర్ రెడ్డి, ఎండీ జాకీర్, సంతోష్ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుధ్యంపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య

**విశ్వంభర, పరిగి** : పరిగి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఆధ్వర్యంలో గణ, వ్యర్ధ పదార్థాల నివారణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హాస్టల్ అన్నం,కూరగాయలు, సరుకులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా విద్యాబోధన చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శాలిని, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ దశరథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**విశ్వంభర, పరిగి** : పరిగి పట్టణంలోని ప్రజా కార్యాలయంలో బుధవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కమిటీ పరిగి చైర్మన్‌గా మంచన్పల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకరణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. చైర్మన్ గా శ్రీనివాసరెడ్డి పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం రైతు బాగోగులతో నేరుగా సంబంధం ఉన్న అత్యంత కీలక రంగం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కమిటీ ద్వారా రైతులకు నూతన సాంకేతికత శిక్షణపై అవగాహన కల్పించవలసిన బాధ్యత కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్ శ్రీనివాసరెడ్డిపై ఉందన్నారు. కార్యాలయ భవనానికి 25 లక్షల వ్యయంతో త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ భవనంతో రైతులకు వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి సేవలు మరింత సమర్థవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన కొద్ది వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రైతులకు 24 వేల కోట్లతో భారత దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారథి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, సురేందర్, కాంగ్రెస్ నాయకులు తౌర్య నాయక్, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి ,యాదయ్య, గోపాల్, మహిపాల్ ,పెంటయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జూలూరి శ్రీధర్ మాతృమూర్తి జూలూరి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట తీదేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోనగంటి గోవర్ధనాచారి, ఉలుపాల శేఖర్ రెడ్డి, ఉలుపాల పురుషోత్తంరెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాసరావు, జెల్లా వెంకటేశ్వర్లు, వీరమల్ల జగదీష్, ఉడుత శంకరయ్య, వలమోని వెంకటయ్య, సందె దేవయ్య, గ్రామ పెద్దలు మోర కిరణ్, దాసరి మల్లయ్య, నేలపట్ల అంజయ్య, తదితరులున్నారు.

- విశ్వంభర, చింతపల్లి

# స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చాల్సిందే

**ఆగస్టు 3న జరిగే వైశ్య రాజకీయ రణభేరి నీ విజయవంతం చేద్దాం**

**జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు**




**వి శ్వంభర, తుంగతుర్తి** : స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చాల్సిందే అని ఆగస్టు 3న జరిగే వైశ్య రాజకీయ రణభేరి నీ విజయవంతం చేద్దాం అని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం చలో హైదరాబాద్ వైశ్య రణభేరి జయప్రదం చేయుట కొరకై మండల ఆర్యవైశ్య సోదరులతో సమావేశం ఏర్పాటు చేసి పోస్టర్ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలం నుండి సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు వైశ్యులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు బండారు రాజా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న , జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, మాజీ రాజకీయ విభాగ అధ్యక్షులు తాటికొండ సీతయ్య , మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఈగ నాగన్న ,సంఘం సభ్యులు గుండా శ్రీనివాస్, మాశెట్టీ వెంకన్న, ఈగ లక్ష్మయ్య, బండారు దయాకర్, గుమ్మడివెల్లి సోమయ్య, ఓరుగంటి శ్రీనివాస్, గోపారపు సత్యనారాయణ, తల్లాడి కేదార్,తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా పూడిక తీత పనులు

### చెత్త తొలిగి ఊపిరి తీసుకుంటున్న నాలాలు



**విశ్వంభర, హైదరాబాద్** : నగరంలోని నాలాలు, క్యాచ్‌పిట్లు, కల్వర్టులు చెత్తను వదిలించుకుంటున్నాయి. కొన్ని ఏళ్లుగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయిన వరద కాలువలు ఇప్పుడు ఊపిరి పీల్చుకుంటున్నాయి. ఏమాత్రం వర్షం పడినా నాలాలు, క్యాచ్‌పిట్స్ నుంచి ఉబికి వచ్చిన వరదతో ఉక్కిరిబిక్కిరి అయిన నగర రహదారులు, నివాస ప్రాంతాలు ఇప్పుడు ఆ ముప్పు నుంచి బయట పడ్డాయి. చెత్త, పూడిక తొలగింపు పనులు నిరంతరంగా జరగడంతో వర్షాలు పడినప్పుడు వరద సాఫీగా సాగుతోంది. హైడ్రా డీఆర్ ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు), ఎంఈటీ (మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్స్)లు నిరంతరాయంగా.. 24 ఇంటూ 7 మాదిరి పని చేసి చెత్తను వదిలిస్తున్నాయి. వర్షం ఉన్నప్పుడు వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో సేవలందించే ఈ బృందాలు.. వర్షం లేని సమయాన్ని మరింత సద్వినియోగం చేసుకుంటున్నాయి. నగర వ్యాప్తంగా పూడిక తీత పనులు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. పూడిక తీయక ముందు.. తర్వాతలా నాలాలు, కల్వర్టులు, క్యాచ్‌పిట్లు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

### లారీల కొద్దీ పూడిక..

కల్వర్టులు, క్యాచ్‌పిట్లు, వరద కాలువల వద్ద లారీల కొద్దీ పూడిక బయట పడుతోంది. చాలా చోట్ల పూడికతో మొత్తం వరద వెళ్లని పరిస్థితి నెలకొంది. అల్వాల్‌లోని బృందావన్ కాలనీలోని కల్వర్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, సిల్ట్‌ను హైడ్రా తొలగించడంతో వరద సాఫీగా సాగుతోంది. బుల్కాపూర్ నాలాలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సిల్ట్‌తో పాటు.. చెత్తను తొలగించే పనులు కొనసాగుతున్నాయి. టోలీచౌక్ ప్రాంతంలోని హకీంపేట, హఫీజ్ బాబా నగర్, సాబాజ్‌కాలనీ అయేషా మసీద్ రోడ్డు తదితర ప్రాంతాల్లో టన్నుల కొద్దీ చెత్త బయట పడుతోంది. ఎల్‌బీనగర్ క్రాస్‌రోడ్సులోని సాయి సదన్ కాంప్లెక్స్, వివేకానంద్ కాలనీలోని క్యాచ్‌పిట్‌స్‌నుంచి మట్టిని తొలగిస్తున్నారు. శివరాంపల్లిలోని ఇందిరా నగర్ కాలనీలో నాలా నుంచి తీసిన పూడికను లారీలతో తరలిస్తున్నారు. బోరబండలోని పెద్దమ్మనగర్ పెద్దమ్మనగర్లో వర్షం పడితే వరద నీరు రహదారులను ముంచెత్తేది.. సిల్ట్ తొలగించడంతో నీరు సాఫీగా సాగిపోతోంది. కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్ రోడ్డులోని కూడికుంట లేక్ ఔట్ లెట్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించి వరద బయటకు వెళ్ళేల చేశారు.

# పదో తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి

### పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే అంటూ పాఠశాల ఆవరణలో ఆందోళన దిగిన కుటుంబ సభ్యులు






**విశ్వంభర, తొర్రూర్** : తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అబ్యాస్ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల మేరకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామం మర్రికుంట తండాకు చెందిన బానోతు వెంకన్న కుమారుడు బానోతు వెంకట్ చైతన్య (15) తొర్రూరు పట్టణ కేంద్రంలోని అభ్యాస ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న క్రమంలో పాఠశాల హాస్టల్ లో ఆదివారం రోజు రాత్రి ఎలుకల మందు తాగి స్పృహ కోల్పోగా గమనించిన పాఠశాల యజమాన్యం హుటాహుటిన తొర్రూర్ పట్టణంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు యాజమాన్యం మీ అబ్బాయికి ఫుడ్ పాయిజన్ అయిందని తెలుపగా తల్లిదండ్రులు వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించారు. అప్పటికే పరిస్థితి విషమించి సోమవారం రాత్రి విద్యార్థి మృతి చెందడంతో కుమారుడి మృతితో తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నీర్ అవుతూ బోరున విలపించి కుమారుడు మృతికి పాఠశాల యాజమాన్యం కారణమని వారి నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని మా కుమారుడి మరణంపై అనుమానాలు ఉన్నాయని విద్యార్థి మృతదేహంతో కుటుంబ సభ్యులు బంధువులు పాఠశాల ఆవరణలో న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న తొర్రూర్ పట్టణ ఎస్ఐ జి ఉపేందర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేసి న్యాయం చేస్తామని అన్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## సీఎమ్మార్ బకాయిలు ఉంటే కేటాయింపులు ఇవ్వొద్దు

**- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**విశ్వంభర, సూర్యాపేట:** పెండింగ్ ఉన్న మిల్లులకు 100శాతం బ్యాంక్ గ్యారెంటీ ఉంటేనే వచ్చే సీజన్ కు అలాట్ మెంట్ సీఎమ్మార్ ధాన్యం పెండింగ్ ఉన్న మిల్లులకు వచ్చే సీజన్ లో ఎట్టి పరిస్థితుల్లో కేటాయించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి 2023 24 పెండింగ్ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బకాయిలు పెండింగులో ఉన్న మిల్లర్లు గడువులోగా సీఎమ్మార్ ధాన్యాన్ని అందించాలని ఆదేశించారు..సీఎమ్మార్ పెండింగ్ ఉన్న మిల్లర్లకు వచ్చే సీజన్ లో సీఎమ్మార్ కేటాయించేది లేదన్నరు. బకాయి ఉన్న మిల్లర్లు 100శాతం బ్యాంక్ గ్యారెంటీ ఇస్తేనే ఆ మిల్లులకు సీఎమ్మార్ ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు సీఎమ్మార్ ధాన్యాన్ని వేగంగా అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, ఏసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎయం బెనర్జీ, డీటీలు ఆరై లు పాల్గొన్నారు.

## పంపనూరు సుబ్రహ్మణ్యుడి కళ్యాణం



**విశ్వంభర, ఆత్మకూరు :** అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం కి యాభక్తాదులందరూ వందల సంఖ్య లో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ బీ బాబు, ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బీఈడీ అభ్యర్థుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

**రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు తలారి గణేష్**



**విశ్వంభర, యాదాద్రి :** 'స్కూల్ అసిస్టెంట్ పోస్టుల డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటాలో బీఈడీ అభ్యర్థులకు కేవలం 30 శాతం ఇస్తూ ఎస్జీటీలకు 70 శాంతం ప్రమోషన్స్ ఇవ్వడాన్ని నిరసిస్తూ.. తమకు కనీసం 80 శాంతం తగ్గకుండా కొటా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు తలారి గణేష్ పిలుపునిచ్చారు. ఈ మహా పాదయాత్ర ఆదివారం ఆగస్టు 3 నుంచి గురువారం 7వ తేదీ వరకు ఉంటుంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి హైదరాబాద్ లోని ఎస్సీఆర్టీ(SCRTవిద్యా కమిషన్) వరకు పాదయాత్ర కొనసాగుతుంది. రాష్ట్రంలోని అభ్యర్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయడంలో భాగస్వామ్యమవ్వాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ



**విశ్వంభర, సరూర్ నగర్ :** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ చిత్ర లే అవుట్ కాలనీ లో యస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ అఫ్ వనస్తలి క్రాంతి సంయుక్త ఆధ్వర్యంలో 12మంది పారిశుధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యస్ ఆర్ ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ చంద్ర రావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా సామాజిక కార్యక్రమలూ చేప డుతున్నామని తెలిపారు. అనంతరం సాదు కృష్ణ కిషోర్ అధ్యక్షులు వనస్తలి క్రాంతి లయన్స్ క్లబ్ వనస్థలి పురం మాట్లాడుతూ తమ లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమకాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో వనస్థలిక్రాంతి లయన్స్ క్లబ్ ప్రతినిధులు సాదు, శ్యామ్ ప్రసాద్, సంధ్య రాణి, నంది రాజు, లక్ష్మినారాయణ, వాసుదేవ రావు, మనోహర్ రెడ్డి, యస్ ఆర్ ఆర్. చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు , శోభ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆనాఫ్ బ్రేకర్ తో సమస్యలకు చెక్

**- విద్యుత్ ఏఈ సింధు**

**విశ్వంభర, ఇనుగుర్తి :** మానుకోట జిల్లా మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం లోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆన్ ఆఫ్ బ్రేకర్ బుధవారం బిగించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు ఏఈ ఎన్.సింధు మాట్లాడుతూ.. సంబంధిత సబ్ స్టేషన్ నుంచి జామ తండా, సీతారామపురం గ్రామాలకు జాయింట్ గా ఒకే ఆన్ ఆఫ్ బ్రేకర్ ఉండేదని ప్రస్తుతం సపరేట్ చేస్తూ రూ. 3 లక్షల విలువగల మరో కొత్త ఆన్ ఆఫ్ బ్రేకర్ బిగించామన్నారు. దీంతో ఎల్సీ తీసుకోవడంలో రెండు గ్రామాలకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ వెంకటేష్,ఎ.ఎల్.ఎన్.లు షేక్ ముస్తఫ,జె.శ్రీకాంత్,వి.డబ్ల్యు మునిగంటి సందీప్ చారి పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

**- ఎమ్మెల్యే బాలునాయక్**



**విశ్వంభర, చింతపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో రమణా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నమని, మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం, అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు. చింతపల్లి మండలానికి 1666 నూతన రేషన్ కార్డులు మంజూరు అయింది తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఆనందం వ్యక్తం చేశారు. కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డిఓ రమణ రెడ్డి, డియస్ఓ వెంకటేశ్వర్లు, డి యం సతీష్, ఎమ్మార్వో రమకాంత్ శర్మ, ఎంపీడీఓ సుజాత, ఏఓ శ్రావణ కుమారి, డిటి అర్షద్, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, డిసిసి నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగం పల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ జడ్పీటీసీలు హరి నాయక్, జంగిటి నర్సింహా, వెంకట నర్సింహా రెడ్డి, వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాస భాస్కర్, నర్సిరెడ్డి, ఆర్ఐ సుజాత, రామారావు, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం

**నకిరేకల్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ**



**విశ్వంభర, నకిరేకల్ :** ఆగస్టు 3న తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యం లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమం ను విజయవంతం చేద్దాం అని నకిరేకల్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాచం సత్యనారాయణ గుప్త ముఖ్య అతిథిగా హాజరై వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా తేల్చాల్సిందేనని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ లో వర్గీకరణ తేవాలని అన్నారు.

ఏ రాజకీయ పార్టీ అయినా వైశ్యులను గుడి , బడి వద్ద సేవ కార్యక్రమాలకు వాడుకుంటున్నారే తప్ప, రాజకీయంలో సీట్లు కేటాయించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మండల అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శెట్టి శ్రీనివాస్, వైశ్య వికాస వేదిక గౌరవ సలహాదారులు కోటగిరి దైవాధీనం, నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు వీరవెల్లి రఘు, టౌన్ సెక్రెటరీ ఉప్పల సంతోష్, నకరికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమా కృష్ణమూర్తి , ఆర్యవైశ్య జిల్లా నాయకులు సోమ యాదగిరి, మంచుకొండ సోమయ్య , గుండా వెంకటయ్య , ఉప్పల రమేష్ , శ్రీకాకుళ వెంకన్న , ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు వీర్లపాటి నరసింహ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, శ్రీ వాసవి సేవా సంఘం నల్గొండ డిస్టిక్ అధ్యక్షుడు శ్రీకాకుళ మిధున్, ఆర్యవైశ్య సంఘం మెంబర్లు కార్యకర్తలు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బహుజనుల హాస్టల్ విద్యార్థుల బాధలు కూటమి ప్రభుత్వానికి కనిపించవా?



**విశ్వంభర, గుత్తి :** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో వైయస్సార్ విద్యార్థి విభాగం గుత్తి అధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో గిరిజన హాస్టల్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ విచ్చేసి హాస్టల్ ని సందర్శించారు. విద్యార్థులతో వారి సమస్యల గురించి మాట్లాడారు అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ల బహుజనుల పిల్లల బాధలను చూడకుండా కళ్ళు మూసుకున్నదని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు భోజన సౌకర్యంలో నాణ్యత లేదని మెనులో ఉన్నది ఒకటి అక్కడ విద్యార్థులు తింటున్నది ఒక్కటి, మేస్, కాస్మొటిక్ చార్జీలు ప్రస్తుతమున్న ధరలకు అనుకూలంగా పెంచకుండా మొద్దు నిద్ర నిద్రపోతుందని విద్యార్థులకు సరిపడా వర్కర్స్ ను నియమించకుండా విద్యార్థులను ఇక్కట్లకు గురి చేస్తున్నదని వారు కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మారుమూలన ఉన్నటువంటి హాస్టల్ల విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి వారి హాస్టల్ నుంచి బస్సు కావాలని గత సంవత్సరాల కాలంగా అడుగుతున్న బస్సును కూడా వేపించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని ఆరోగ్యం చెడిపోతున్న వైద్యులు ఏఎన్ఎం హాస్టల్ని సందర్శించలేదని విద్యార్థులకు ఇవ్వవలసిన ట్రంక్ పెట్టె, గ్లాసులు, చాపలు,దుప్పట్లు ఇంకా ప్రభుత్వం ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నదని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు జగదీష్ రాహుల్ రెడ్డి, మణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర , ఎల్బీనగర్ :** మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ల కుమారుడు నికిల్ రెడ్డి, శివాని ల వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, అంకిరెడ్డి, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కొండ్ర శ్రీనివాస్, సాజిద్, మహేందర్ రెడ్డి ,పెంబర్తి శ్రీనివాస్, ముంచితల జగన్, కంచర్ల శేఖర్ ,రుషి, మురళీధర్ రెడ్డి , ఆర్కె పురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**బుధవారం కొండాపూర్ హఫీజ్పేట్ 109 వ డివిజన్ పరిధిలో,డబల్ బెడ్ రూంలో చేపట్టిన సీవరేజ్ లైన్ మరమ్మతు పనులను, స్థానిక ఎమ్మెల్యే ప్యాక్స్ చైర్మన్ అరికె పూడి గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలింగ్ గౌతమ్ గౌడ్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా హఫీజ్పేట కైదమ్మ కుంట చెరువు ట్రాకింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.**

**- విశ్వంభర, కొండపూర్**

## మార్కెట్ యార్డ్ లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డికి టీఎన్జీవో వినతి**

**విశ్వంభర, హైదరాబాద్ :** వ్యవసాయ మార్కెట్ యార్డులోని కాళీ పోస్టర్ భర్తీ చేయాలని టిఎన్జి ఉపాధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు. సీఎంను ఆయన నివాసంలో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిస్థితి పై వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో శాఖ పరంగా 60 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సిబ్బంది పై పని భారం పెరిగిందని పేర్కొన్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడాలని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి సీఎం సూచించారని తెలిపారు.





## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**విశ్వంభర, ఇబ్రహీంపట్నం :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామనీ మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి,కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, తహసిల్దార్ సునీత, మునిసిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ తో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. నవీన్ కుమార్ రెడ్డి.**

**విశ్వంభర, రంగారెడ్డి కలెక్టరేట్ :** తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ , కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ మైనారిటీస్ (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, పార్సీలు, జైనులు, బౌద్ధులు) చదువుకున్న యువతకు నాలుగు నెలల ఫౌండేషన్ కోర్సు కింద ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె.నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1, 2, 3, 4, ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్, సమీప భవిష్యత్తులో జరగబోయే ఇతర ప్రభుత్వ ఉద్యోగ పోటి పరిక్షలకు సిద్ధం చేయడం ,విజయం పొందుట కొరకై ప్రభుత్వం ఈ అవకాశం కలిపిస్తున్నదని ఆయన అన్నారు. దరఖాస్తులకు చివరి తేది 21 ఆగష్టు 2025 వరకు పొడిగించనైనదని తెలిపారు. నాలుగు నెలల కాల వ్యవధి గల కోర్సు, ఇందులో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడుతుందని, అర్హులైన మైనారిటీ నిరుద్యోగ యువత అవసరమైన సర్టిఫికెట్ కాపీలు ధరఖాస్తుతో జత చేసి ఆగస్టు 21 లోపు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నీ సంప్రదించవచ్చని సూచించారు.

## స్టెనో-టైపిస్టు ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశ్వంభర, మహబూబాబాద్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ నందు ఖాళీగా ఉన్న (1) స్టెనోటైపిస్టు ఉద్యోగానికి శాశ్వత ప్రాతిపదికన నియమించడానికి నోటిఫికేషన్ విడుదల చేసామని ఇట్టి పోస్టుకు ఈనెల 30 వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై ఆగస్టు నెల 13వ తేదీ వరకు స్వీకరించబడునని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు డిగ్రీ, షార్ట్ హాండ్ హయ్యర్ 120 వర్డ్స్ పీఎం, టైప్ హయ్యర్ గ్రేడ్ అర్హతలు ఉండవలెనని, దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిన తర్వాత నియామక పరీక్ష తేదీ ప్రకటించబడునని అన్నారు. దరఖాస్తులను పోస్ట్ ద్వారా మరియు కొరియర్ ద్వారా మాత్రమే స్వీకరించ బడునని, ఈ నియామకానికి సంబందించిన పూర్తి వివరాలకు కోర్ట్స్ వెబ్సైట్ నందు మహబూబాబాద్ నందు సంప్రదించాలని వారు కోరారు.

## నెల్లికుదురులో ఫెర్టిలైజర్ షాపులు విజిట్

**విశ్వంభర, నెల్లికుదురు:** మండల కేంద్రం నెల్లికుదురులోని ఫర్టిలైజర్ షాపులను,పిఎసిఎస్ సంఘాలను,ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారిఎ. శ్రీనివాస రావు,ఎంఏఓ షేక్ యాస్మిన్ తో కలిసి బుధవారం విజిట్ చేశారు. ఎరువుల నిల్వలను, ఈ పాస్ మెషిన్లో గల స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువుల డీలర్స్ ఎమ్మార్పీ రేటుకే ఎరువుల ను విక్రయించాలని, కృతిమ కొరత సృష్టిస్తే సంబంధిత డీలర్స్ పైన కఠిన చర్యలు తీసుకొని ఫెర్టిలైజర్ లైసెన్స్ ను రద్దు చేస్తామని హెచ్చరించారు.



# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాదించాలి

**- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**విశ్వంభర, మహబూబాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హౌసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్ధిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసన సభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు.

సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారు.

ఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్ధ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు.

**విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్దంగా ఉండాలి**

జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు, సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబందించిన ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## యువత గ్రంథాలయాలను వినియోగించు కోవాలి

**- ఆందోజు నాగభూషణం**

**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** గ్రామీణ గ్రంధాలయాలను ప్రోత్సహించాలని నారాయణపురం మండలంలోని జనగామ గ్రామంలో గల కాళోజి గ్రంథాలయానికి టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ ఎడిటర్ వడ్లపాటి శ్రీబాల 120 గ్రంథాలను అనుముల శ్రీనివాస్ ద్వారా పంపించారని గ్రంథాలయ చైర్మన్ అందోజు నాగభూషణంఅన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాల మీద మక్కువతో శ్రీబాల మా గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేయడం అభినందనీయం అని, అలాగే గ్రంథాలయం అభివృద్ధికి సాహితి వేత్తలు ,పుస్తకప్రియులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి గ్రంథాలయాలు ప్రారంభించాలని దాని కోసం విపంచి ఫౌండేషన్ ముందు వుంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో తండా కృష్ణంరాజు, గజవెల్లి భాస్కర్ గుప్తా ,లోడే యాదయ్య ,గంగాపురం సాయి ,పోలోజు వెంకటాచారి ,కూరెళ్ళ నరసింహాచారి,గోదా మల్లిఖార్జున్, ఉప్పల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పులుల దినోత్సవం



**విశ్వంభర, డిండి :** డిండి మండలం కేంద్రంలో స్థానిక తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో అమ్రాబాద్ టైగర్ రిజర్వు యూత్ అండ్ ఏకోక్లబ్ఆధ్వర్యంలో జంతు శాస్త్ర అధ్యాపకులుడాక్టర్ కే శ్యాంసుందర్ అధ్యక్షతన అంతర్జాతీయ పులులదినోత్సవం నిర్వహించారు. అనంతరం డాక్టర్ కె శ్యాంసుందర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యానికి జీవగ్ర పులి అని భూమ్మీద మానవాళి కంటే ముందు ఎన్నో వన్యప్రాణుల మనగడ ఉందని అడవిలో ఉన్న జంతువులు అన్నింటిలో పులి డిఫరెంట్ ప్లస్ యూనిక్ యానిమల్ అని ప్రపంచంలో ఉన్న పులుల్లో మూడవ వంతు భారతదేశంలో ఉండటం విశేషం పులి అటవీ సమతుల్యాన్ని కాపాడుతుందని,పులి సాధారణంగా క్రూర జంతువు అని అంటారు కానీ, పులి సాదు జంతువేనని ఆయన పులి ఆత్మరక్షణ కోసం మాత్రమే దాడి చేస్తుందని, మిగతా పరిస్థితులలో సాధారణంగానే ఉంటుందని అన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ జోన్లో ప్రస్తుతం 36 పులులు ఉన్నట్లు ఆయన తెలిపారు. మన భారతదేశానికి చెందిన పులి బెంగాల్ టైగర్ సంతతికి చెందినదని ఆయన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నారాయణ రెడ్డి , ఉపాధ్యాయ బృందం,శ్రీలత, బిచ్చయ్య, రమ, సుశీల, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, సోమయ్య, చెన్నయ్య,రవి, బాలకృష్ణ, విజయ్, శ్రీను శ్రీలత, సందీప్, రమేష్, రాజు, రూంషా, జ్యోతి, ధనలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర నామవళి పుస్తకం ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్ :** రాగయుక్తంగా, లయబద్ధంగా వినడానికి చదువుకోవడానికి అత్యంత సులువైన విధంగా శ్రీ కాశీ విశ్వేశ్వర నామవళి పుస్తక రచయితను అభినందించిన ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి. అడిక్మెట్ లోని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ హాలులో శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ రఘు శ్రీ , రామ చంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై కే హెచ్ ఎస్ జగదాంబ రచించిన శ్రీ కాశీ విశ్వేశ్వర నామావళి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పటనానికి, ఆధ్యాత్మిక చింతనకు అందనంత దూరంలో వెళ్తున్న యువత నేటి ఏఐ యుగంలో కూడా యువతరాన్ని సైతం చదివించగల గొప్ప ఆధ్యాత్మిక పుస్తకం తీసుకువచ్చిన రచయిత్రిని కొనియాడారు.ఈ సందర్భంగా రచయిత్రులు సుజాత రాజశేఖర్, డాక్టర్ గీత శివరాం, సూరి సీతారాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు సంస్థ నిర్వాహకులు రచయితలు శ్రీ కాశీ విశ్వేశ్వర నామవళి పుస్తక రచయిత్రి జగదాంబను ఘనంగా సత్కరించారు.

## మంద ఎట్టమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం




**విశ్వంభర, నార్కెట్ పల్లి :** మంద ఎట్టమ్మ జ్ఞాపకార్ధంగా వారి కుమారులు కోడళ్ళు,కూతుళ్లు కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 335 రోజున అన్నదానం చేయడం జరిగింది. కుమారులు మాట్లాడుతూ మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని ని ఇంత పెద్ద వాళ్ళని చేసింది. మా మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాది, ఆలా ఉండానికి ప్రతి సంవత్సరం నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసాడు.100మంది ఆకలి లో రూపం అయింది మా అమ్మ అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం అని కొడుకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మంద దుర్గయ్య, సుధాకర్ స్వామి, సువర్ణ, స్కరాజ్యం, బోడ శేఖర్ పాల్గొన్నారు.

## సీఐగా బాధ్యతలు చేపట్టిన బాలస్వామి




**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా బుధవారం బాల స్వామి బాధ్యతలు చేపట్టారు. నూతన సీఐ బాలస్వామికి ఘట్కేసర్ పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు బాలస్వామి మేడిపల్లి పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు బదిలీగా వచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కార్యవర్గం ఏర్పాటు

**విశ్వంభర, కల్వకుర్తి :** కల్వకుర్తి మండలం మాచర్ల గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ బుధవారం ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షునిగా మహమ్మద్ దస్తగిరి, ఉపాధ్యక్షులుగా యద్మ శేషిరెడ్డి,పోలే రవి, గుండె బాలకృష్ణయ్య గౌడ్, ఆవ గణేష్,రామాంజనేయులు,కార్యనిర్వహక అధ్యక్షులుగా అదిరాల యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా తాంద్ర వెంకటయ్య, కార్యదర్శులుగా చాకలి శ్రీశైలం, తిరుపతయ్య, మేకల కురుమయ్య, మహమ్మద్ సికిందర్,చెదురుపల్లి శ్రీశైలం,కోశాధికారిగా G. సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొత్తోల్ల పరుష రాములు, టి శ్రీకాంత్ రెడ్డి ,మోటాపురం ఆంజనేయులు ,గౌడుగు శ్రీనివాసులు, నామముని శ్రీనివాసులు, గోరేటి చిన్న జంగయ్య ,ఒట్టేపు రామస్వామి ,నామని రామకృష్ణ ,తలారి నరేష్, ఏ కిరణ్ రెడ్డి, కొత్తోల్ల చెన్నయ్య,మోటాపురం రవి, ఓర్సు రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ముఖ్య సలహాదారులుగా తలసాని లక్ష్మారెడ్డి, రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిజామొద్దీన్ , పలుస రామచంద్రయ్య గౌడ్, గౌడుగు జలాల్, మేకల పాండు , సాధు అంజారెడ్డి, పర్వత రెడ్డి,జి. రాంరెడ్డి,ఆవ రామచంద్రయ్యా, యాదయ్య గౌడ్ లు నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు, గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన తలసాని శ్రీధర్ రెడ్డికి, నూతన అధ్యక్షుడు దస్తగిర్ లకు సన్మానించారు.

## నవ్యకీర్తికి మాజీఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**విశ్వంభర, కొందుర్గు :** కొందుర్గ్ మండలం పాత ఆగిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమార్తె నవ్య కీర్తి ఇంటర్మీడియట్లో 993 మార్కులు సాధించింది, ఇంజనీరింగ్ సీటు హైదరాబాదులోని ప్రైవేట్ కళాశాలలో రావడం జరిగింది. స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నవ్య కీర్తికి ఆర్థిక సహాయాన్ని పంపించి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ద్వారా విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మారుమూల పల్లెలోని పిల్లలు కూడా విద్యలో అద్భుతంగా రాణిస్తున్నారని జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అబ్దుల్ కలాం, యాదగిరి, భిక్షపతి తదితరులు ఉన్నారు.

## పని గంటల పెంపునకు వ్యతిరేకంగా రండి

**- కొత్తపెల్లి రవి , బిళ్ల కంటి సూర్యం లు పిలుపు**

**విశ్వంభర, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రం లో గురువారం జరిగే ప్రదర్శన, ధర్నాలకు తరలి రండి అని రవి , సూర్యం లు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని పెంపుకు వ్యతిరేకంగా ఈ నెల జూలై 31న జిల్లా కేంద్రం లో ప్రదర్శన, ధర్నాలు జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కొత్త పల్లి రవి, బిళ్ళ కంటి సూర్యంలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లోని మున్సిపాలిటీ కార్మికులతో , రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది, కార్మికులను పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికి పని గంటలు పెంచారని అన్నారు. 8గంటల పని నుండి 10 గంటల పని వరకు ఎవరికి మేలు చేస్తుందని ఫైర్ అయ్యారు. అంతేకాకుండా 8 గంటల పని అమలు కోసం దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని, ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని, ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం తలలోని ద్వంద అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముందు జరిగే ధర్నాలో భాగంగా జూలై 31న ఈ ధర్నాను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన, విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరన్న, వెంకన్న, లక్మి, వీరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మస్థల ఘటనపై ప్రతి ఒక్కరూ స్పందించాలి

- బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సమితి



**విశ్వంభర, హైదరాబాద్ :** ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం మగ్దూం భవన్ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం సదా లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన మహిళా సమాఖ్య జాతీయ సహాయ కార్యదర్శి డా. కే రజని మాట్లాడుతూ.. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంద అన్నారు.గతంలో అక్కడ స్వచ్ఛతా (పారిశుద్ధ్య) కార్మికుడిగా పనిచేసిన వ్యక్తి స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి 1995 నుండి 2014 మధ్య అనేక మంది మహిళలు, చిన్నారుల మృతదేహాలు అక్కడ బలవంతంగా ఖననం చేయబడ్డాయని ఆ దారుణాలు చూడలేక తను అక్కడ నుండి పారిపోయి దూరంగా ఉన్నానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దారుణ ఘటనలో వంద మందికి పైగా హత్యకు గురయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేశాడని. ఇన్ని నేరాలు జరిగిన క్రమంలో స్థానిక పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పసిగట్ట లేకపోయారు అని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో విచారణ స్వతంత్రంగా జరగాలని డిమాండ్ చేశారు . ఇందులో కొంతమంది పైన లైంగికదాడులు జరిగినట్టుగా ఫిర్యాదు చేసిన వ్యక్తి ఆరోపించారని అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, శ్రామిక మహిళా ఫోరం కన్వీనర్ ప్రేమపావని S. ఛాయదేవి కృష్ణకుమారి పడాల నళిని ఐద్వ ఆశ లత, సోషల్ ఆక్టివిస్ట్ ఖలీదా పర్వీన్, Pow అనసూర్య, CMS జ్యోతి, తిరుమల, సవిత లు పాల్గోని మాట్లాడి ఈ క్రింది డిమాండ్ లను చేశారు.

**డిమాండ్స్ :**

1. నిష్పక్షపాతమైన ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) ఆధ్వర్యంలో అన్ని కోణాలనూ పరిశీలిస్తూ, బాధితులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి.
2. జాతీయ మహిళా కమిషన్ చొరవ తీసుకొని ధర్మస్థల లో నిజ నిర్ధారణ చేయాలి
3. . ధర్మస్థల ను దేవాదాయ ధర్మాదాయ శాఖ తీసుకోవాలి
. ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి
4. తెలంగాణ నుండి మహిళా సంఘాలతో నిజ నిర్ధారణ కమిటీ ధర్మస్థలకు వెళ్లాలి
5. బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం, పునరావాసం, ప్రభుత్వ పరంగా మద్దతు లభించాలి.

## తొలిసారి తెలంగాణకు రానున్న ప్రియాంక కక్కర్

- రాష్ట్రంలో మూడు రోజుల పర్యటన ఖరారు
- మొదటి రెండు రోజులు మీడియా ప్రతినిధులతో సమావేశం
- మూడవరోజు కార్యకర్తలతో దేశ, రాష్ట్ర రాజకీయాలపై సమీక్ష,రాబోయే స్థానిక ఎన్నికల్లో పట్టుకోసం దిశా నిర్దేశం




**విశ్వంభర, హైదరాబాద్ :** ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ చీఫ్ స్పోక్స్ పర్సన్ అడ్వాకెట్ ప్రియాంక కక్కర్, తెలంగాణ రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఆగస్టు 1 నుండి 3వ తేదీ వరకు ఆమె మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారు. తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులైన తర్వాత ఆమెకు ఇది తొలి పర్యటన.

పర్యటన వివరాలు

* ఆగస్టు 1 మరియు 2: ప్రియాంక కక్కర్ పత్రికా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో సమావేశమవుతారు. ఈ సమావేశాలలో ఆమె దేశ, రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను పంచుకుంటారు.

* ఆగస్టు 3: హైదరాబాద్లో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు.

పర్యటన లక్ష్యాలు:

ఈ పర్యటన ప్రధానంగా తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని గెలిపించుకోవడానికి కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేస్తారు. ముఖ్యంగా, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యా మరియు వైద్యం రంగాలపై దృష్టి సారించనుంది. రాజ్యాంగంలో పేర్కొన్న ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపిస్తూ, ఈ అంశాలపై ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ భావిస్తోంది. ఢిల్లీ మరియు పంజాబ్ లలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన విద్యా, వైద్య సంస్కరణలు మరియు వాటి విజయం గురించి ప్రియాంక ఈ పర్యటనలో వివరిస్తారు. ప్రజా సమస్యలపై పోరాడటానికి, ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజల్లోకి మరింత తీసుకెళ్లడానికి ఈ పర్యటనలో ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. ఢిల్లీలో పార్టీ సాధించిన విజయాలు, ముఖ్యంగా పాఠశాలలు మరియు మొహల్లా క్లినిక్ల వంటి ప్రజల ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అభివృద్ధిని ఉదహరిస్తూ, తెలంగాణలోనూ అలాంటి మార్పులు తీసుకురాగలమని ప్రజలకు హామీ ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ నాయకులు మహమ్మద్ మజీద్,విజయ్ మల్లంగి పాల్గొన్నారు.

## బ్లాక్ మార్కెట్ యూరియా దందాపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**విశ్వంభర, చిట్యాల:** వెలిమినేడు పిఏసిఎస్ లో బ్లాక్ మార్కెట్ యూరియా దందాపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన చైర్మన్ రఘుమారెడ్డి రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలనీ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గత కొంతకాలంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు PACS ద్వారా రైతులకు ఇవ్వవలసిన యూరియాను అక్రమంగా ప్రైవేట్ కంపెనీకి విక్రయించిన ఘటనపై ఆయన చిట్యాల పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు, గత సంవత్సర కాలం నుండి వెలిమినేడు పిఏసిఎస్ లో అనేక అవకతవకలు జరిగినట్లు ఆయన ఆరోపించారు, చైర్మన్ రఘుమారెడ్డి సొసైటీనీ భ్రష్టు పట్టించారని, స్థానిక ఎమ్మెల్యే కమిషన్ల దందా కోసమే ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు, బ్లాక్ మార్కెట్ యూరియా దందా వలన యావత్ తెలంగాణ రైతులు దుమ్మెత్తి పోతున్నారన్నారని మండిపడ్డారు, రైతులకు ఇవ్వవలసిన యూరియా నిల్వను PACS చైర్మన్ రఘుమారెడ్డి ఆదేశాలతో DEF Ad Blue అనే ప్రైవేట్ కంపెనీకి అక్రమంగా విక్రయించారని, ఇప్పటికే ఒక్క లోడ్కు 50 బస్తాల చొప్పున దాదాపు 1000 బస్తాలు ప్రైవేట్ సంస్థకు తరలించబడినట్టు ఆయన ఆరోపించారు, ఈ తతంగానికి కారణమైన అసలైన సూత్రధారులను పక్కకు నెట్టి, ఒక అమాయక అటెండర్ పై నేరాన్ని మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు, ఇది రైతులకు తీవ్ర అన్యాయం మరియు వ్యవసాయ రంగంపై జరుగుతున్న దాడిగా ఆయన పరిగణించారు, రైతులకు ఉచితంగా లేదా సబ్సిడీ ధరకు ఇవ్వవలసిన యూరియాను ఇలా మాఫియాల దారిలో తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు, ఇప్పటికే రైతుబంధు నిలిపివేసిన ప్రభుత్వం, ఇప్పుడు యూరియాను కూడా వంచిస్తూ రైతులను దుర్భర స్థితిలోకి నెట్టి వేస్తోందనీ ఫైర్ అయ్యారు, దీనికి కారణమైన చైర్మన్ రఘుమారెడ్డి రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలనీ, ఈ అక్రమ వ్యవహారానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యేపై కూడా బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలనీ రైతులకు నష్టాన్ని తీరుస్తూ, యూరియా సరఫరా తక్షణమే పునరుద్ధరించాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్‌లో అతడి వాంగ్మూలం రూ.11 కోట్లు పట్టించింది




**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ కుంభకోణంలో భారీగా నగదు పట్టుబడటం వైకాపా నేతలను కంగుతినిపిస్తోంది. మద్యం ముడుపులతో దాచిన రూ.11 కోట్ల నగదు డంప్ బయటపడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో చాలా మందిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ ఈ తరహాలో నగదు స్వాధీనం చేసుకోవడం ఇదే తొలిసారి. లిక్కర్ స్కామ్‌లో ఏ40 నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే సిట్ అధికారులు హైదరాబాద్ శివారులోని ఫామ్‌హౌస్‌లో రూ.11 కోట్లు స్వాధీనం చేసుకోగలిగారు. దీంతో వరుణ్ పురుషోత్తం ఎవరనే చర్చ జరుగుతోంది.

**కాఫీ షాప్‌లో పనిచేసి..**

**కంపెనీ హెడ్‌గా మారి..**

సికింద్రాబాద్‌కు చెందిన వరుణ్‌కుమార్ ఇంజినీరింగ్ చదివాడు. హైదరాబాద్‌లోని ఓ కాఫీ షాపులో నెలకు రూ. 32వేల వేతనంతో పనిచేశాడు. ఇతన్ని ప్రవాసాంధ్రుడైన ఓ వైద్యుడి ద్వారా రాజ్ కెసిరెడ్డి బృందం మద్యం కుంభకోణం ఉచ్చులోకి దించింది. పుదుచ్చేరిలోని లీలా డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వరుణ్‌ను ఏపీ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించి, అతని ద్వారా రూ.వందల కోట్లు కొల్లగొట్టారు. తమిళనాడులోని ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్‌కు సంబంధించిన డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లను రాజ్ కెసిరెడ్డి బెదిరించి.. వారి అనుబంధ సంస్థ అయిన లీలా డిస్టిలరీస్‌ను తన గుప్పిట్లో పెట్టుకున్నారు. లీలా డిస్టిలరీస్‌తో ఆథరైజేషన్ ఇప్పించి.. వరుణ్‌ను ఆ కంపెనీకి ఏపీ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించారు. అతని పేరుతో బ్యాంకు ఖాతా తెరిపించి.. రూ.10కోట్ల వరకు చెక్ పవర్ కల్పించారు. సొంతంగా మద్యం తయారు చేసే కనీస మౌలిక సదుపాయాలు లేని లీలా డిస్టిలరీస్‌కు ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ నుంచి భారీగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. 2020 జూన్ నుంచి 2024 మార్చి మధ్య 21 నెలల్లో బెవరేజెస్ కార్పొరేషన్ ఈ సంస్థ ఖాతాలో ఏకంగా రూ.459 కోట్లు జమ చేసింది. ఈ వ్యాపార పరిమాణం అసాధారణంగా ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఈ డబ్బంతా వెంటనే వేర్వేరు ఖాతాల్లోకి మళ్లిపోయింది. వాటిని విశ్లేషించిన సిట్ అధికారులు అందులో అత్యధిక శాతం కల్పిత కంపెనీలతో నిర్వహించిన లావాదేవీలుగా గుర్తించారు. లీలా డిస్టిలరీస్ ద్వారా రూ.453.97 కోట్ల రూపాయల వరకు మద్యం కొనుగోళ్లకు జమ కాగా వెనక్కి రూ.62 కోట్ల వరకు ముడుపులుగా వచ్చాయని సిట్ తమ తొలి ఛార్జిషీటులో ప్రస్తావించింది. ఎస్ఎన్‌జే షుగర్స్ అనుబంధ సంస్థ ఈ లీలా డిస్టిలరీస్. లీలాస్ బ్రిలియెంట్ బ్లెండ్ సుపీరియర్ గ్రెయిన్ విస్కీ, బ్రిటిష్ ఎంపైర్ ప్రీమియం మెచ్యూర్డ్ బ్రాండ్లు ఇక్కడ తయారు చేయించారు. దర్యాప్తులో దీనికి సంబంధించి పక్కా ఆధారాలు లభించడంతో సిట్ అధికారులు వరుణ్‌ను నిందితుడిగా చేర్చారు. లిక్కర్ స్కామ్ కేసు నమోదైన తర్వాత కీలక వ్యక్తులు అతన్ని దేశం దాటించినట్టు సమాచారం. అప్పటి నుంచి విదేశాల్లో ఉంటున్న వరుణ్‌పై లుకౌట్ నోటీసుతో పాటు విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. నిన్న దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న వరుణ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వరుణ్ విప్పే గుట్టుతో మరెన్ని మద్యం నగదు డంపులు బయటికొస్తాయనే చర్చ జరుగుతోంది.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**విశ్వంభర, కడ్తాల్:** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇమీడియట్ పాస్ట్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ కడ్తాల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని, అన్నార్తులను ఆదుకోవడం వారి ఆకలి బాధను తీర్చడం గొప్ప ధర్మ కార్యక్రమం అని, ఇలాంటి పుణ్య కార్యక్రమాలు చేసే భాగ్యం లయన్స్ క్లబ్ సభ్యులకు మీల్స్ అండ్ వీల్స్ అనే ప్రోగ్రామ్ ద్వారా దొరికిందని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలకు ఇక్కడికి ఎన్నోసార్లు రావడం జరిగిందని, మారుమూల ప్రాంతాలలో సేవలందించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ విశేష కృషి చేయుచున్నదని, ఈ క్లబ్బు జిల్లాలోనే కాకుండా మల్టిపుల్ స్థాయిలో కూడా వివిధ క్లబ్బులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

## స్థానికంలో గెలుపు లక్ష్యంగా కృషి చేయాలి

**- బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు**



**విశ్వంభర, నెల్లికుదురు:** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు పార్టీ శ్రేణులను ఆదేశించినట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం మానుకోట పర్యటనకు వచ్చిన రామచంద్రరావును నెల్లికుదురు బిజెపి నేతలు కలిశారు. దీంతో ఆయన నాయకులకు దిశా నిర్దేశం చేశారన్నారు. కార్యక్రమంలో బూతు అధ్యక్షులు బొబ్బల కృష్ణ,తూముశ్రీనివాస్, ఎండి ముస్తఫా,కొలిపాక రమేష్, నీలం మల్లేష్,జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను విమర్శిస్తే సహించం



**విశ్వంభర, సిద్దిపేట :** మంత్రి వివేక్ వెంకటస్వామిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ ఎప్పుడు వ్యతిరేకం కాదన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుకు సంకల్పిస్తే.. కేసీఆర్ ఉద్దేశ్యపూర్వకంగా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారన్నారు. ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సమాజం కంటే కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంటే బీఆర్ఎస్‌కు మింగుడు పడటం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్‌పై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్యాదరి మధు, గాయాజుద్దీన్, హర్షద్, రాజిరెడ్డి, రవితేజ, మునీరుద్దీన్, స్నేహిత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**విశ్వంభర, మహబూబాబాద్ :** ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ, సెంటర్(ఏటీసీ)లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో ఈ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవేశాలకు సమందించిన ప్రచార పత్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి కలెక్టర్ చాంబర్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. బాబు, , శిక్షణాధికారి ఎస్.ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరువతో రోడ్డు మరమ్మతులు



**విశ్వంభర, రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట ఊరి మధ్య నుంచి దుబ్బాక వెళ్లే దారి వరకు రోడ్డు గుంతల మయంగా ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తాత్కాలికంగా డస్ట్ కంకర వేయించి గుంతలను పూడిపించారు.ఈ కార్యక్రమంలో జమీరొద్దీన్, పృథ్వీరాజ్,అక్రమ్,నాసర్ సుధాకర్ పాల్గొన్నారు.

## 127 ఏళ్ల అనంతరం భారత్‌కు బుద్ధుడి పవిత్ర అవశేషాలు



**విశ్వంభర, నేషనల్ బ్యూరో :** బ్రిటిష్ హయాంలో భారత్ నుంచి తరలిపోయిన బుద్ధుని పవిత్ర అవశేషాలను. 127 ఏళ్ల తర్వాత స్వదేశానికి తిరిగి తీసుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దేశ సాంస్కృతిక వారసత్వానికి సంతోషకరమైన రోజుగా పేర్కొన్నారు. 1898లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని పిపర్‌హవా ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో బయటపడిన ఆ పవిత్ర అవశేషాలను.. వలస పాలన సమయంలో మన దేశం నుంచి తరలించారని గుర్తుచేశారు.''బుద్ధుని పవిత్ర 'పిపర్‌హవా' అవశేషాలు 127 ఏళ్ల తర్వాత తిరిగి భారత్‌కు తీసుకురావడం దేశవాసులందరికీ ఎంతో గర్వకారణం. బుద్ధుడు, ఆయన బోధనలతో దేశానికి ఉన్న అనుబంధాన్ని ఈ పవిత్ర అవశేషాలు చాటిచెబుతున్నాయి. అదేవిధంగా అద్భుతమైన సంస్కృతిని పరిరక్షించడం పట్ల మన నిబద్ధతను చాటుతున్నాయి. ఈ అవశేషాలు 1898లో వెలుగులోకి వచ్చాయి. కానీ.. వలసపాలనలో భారత్ నుంచి వేరే ప్రాంతానికి తరలించారు. ఈ ఏడాది ప్రారంభంలో ఓ అంతర్జాతీయ వేలంలో అవి కనిపించాయి. దీంతో వాటిని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఇందులో భాగమైన వారందరికి అభినందనలు'' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.పిపర్‌హవా ప్రాజెక్టు వెబ్‌సైట్ వివరాల ప్రకారం.. 1898లో యూపీలో భారత్ నేపాల్ సరిహద్దు సమీపంలోని పిపర్‌హవాలో ఓ పురాతన బౌద్ధ స్తూపం తవ్వకాల సమయంలో పెద్ద రాతిపెట్టెలో కొన్ని అవశేషాలు బయటపడ్డాయి. ఇందులో గౌతమ బుద్ధునికి చెందినవిగా భావిస్తున్న అస్థి అవశేషాలు, పేటికలు, బంగారు ఆభరణాలు, రత్నాల వంటివి ఉన్నాయి. బౌద్ధులకు పంపిణీ చేసేందుకుగానూ.. ఆ పవిత్ర అస్థి అవశేషాలను సియామ్ (ప్రస్తుత థాయ్‌లాండ్) రాజుకు అప్పగించినట్లు వెబ్‌సైట్ చెబుతోంది. అప్పట్లో అవశేషాలను ఉంచిన ఆ పెద్ద రాతి పెట్టె ప్రస్తుతం కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియంలో ఉంది.

## మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ దీక్షలు

**విశ్వంభర, హైదరాబాద్ :** మధ్యాహ్న భోజన వంటకార్మికుల అన్ని సమస్యలను పరిష్కరించకుండా, కాలయాపనకు వ్యతిరేకంగా ఏఐటియుసి అనుబంధ సంస్థ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆఫీసు బేరర్ల సమావేశంలో ప్రభుత్వానికి డిమాండ్స్ నోటీస్ ఇచ్చి ఆగష్టు 6, 7 తేదీలలో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరాహార దీక్షలు, వంట వార్పు చేస్తామని సెప్టెంబర్ 1 నుండి రాష్ట్ర వ్యాపితంగా నిరవదిక సమ్మె చేస్తామని హెచ్చరిక చేయడంతో ప్రభుత్వ దిగివచ్చి ''ఎద్దేకళ్లను తుడిచినట్లుగా'' విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికొలస్ మధ్యాహ్న భోజన పథకానికి కేవలం 3 నెలలకు 51.78 కోట్లు విడుదల చేయడాన్ని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ అధికారులను తప్పుపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తి చొప్పున భరిస్తూ పాఠశాలలో 1 నుండి 10 తరగతుల విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పతకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా ప్రతినెలా నిధులు కేటాయించలేని ఆర్థిక దుస్థితిలో ప్రభుత్వం ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ప్రతినెల వేతనాలు రాక, మెస్ బిల్లులు ప్రతినెల ప్రభుత్వం చెల్లించకపోవడంతో తమ పుస్తెలను తాకట్టుపెట్టి, వడ్డీలు చెల్లిస్తూ వంట కార్మికులు వంటలు వండి పిల్లల కడుపులు నింపాలా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వంట కార్మికులు చేస్తున్న న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాపితంగా పెద్ద ఎత్తున ఆందోళనలలో పాల్గొంటుందని తెలిపారు. పెంచిన వేతనం 3 వేల నుండి 10 వేల రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలు ఒక ప్రక్క, అప్పులకు వడ్డీలు కడుతున్న వంట కార్మికులకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే 10 వేలు జీతం పెంచుతానని రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, గ్యాస్, కోడిగుడ్లు వంటివి ప్రభుత్వమే పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కనీసవేతనాల చట్టం ప్రకారం నెలకు 26 వేల వేతనం చెల్లించాల్సి ఉండగ, కేవలం నెలకు 3 వేలు గౌరవ వేతనం కూడా ప్రతి నెలా చెల్లించకపోవడంతో కార్మికులు వేదనకు గురౌతున్నారని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇయస్ఐ, పిఎఫ్, ప్రమాదనష్ట పరిహార చట్టం, సమాన పనికి సమాన వేతన చట్టం అమలు చేయాలని, ప్రతినెల ప్రభుత్వం నెలవారి వంట ఖర్చుల బిల్లులను, ప్రతినెల వేతనాలను కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన వంట కార్మికులు చేసే అన్ని పోరాటాలలో ప్రత్యక్షంగా ఎఐటియుసి నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి



విశ్వంభర, కోదాడ : ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పి లుపునిచ్చారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3 న హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సామాజిక సేవలో అగ్ర భాగాన ఉండే ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్య జనాభా దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పక్షాలు స్థానాలను కేటాయించనప్పటికీ ఆర్య వైశ్యులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని సూచించారు. దాంతో ఆర్యవైశ్యుల సత్తా ఏమిటనేది రాజకీయ పార్టీలకు తెలుస్తుందన్నారు. అన్ని రాజకీయ పక్షాలు స్థానాల కేటాయింపులో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించేంత వరకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ఆగస్టు 3 న వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరికి కోదాడ పట్టణము, మండలము నుండి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వైశ్య సంఘం నాయకులు గరిన శ్రీధర్, పైడిమర్రి వెంకట్ నారాయణ ,వంగవీటి రామారావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధు, ఓరుగంటి ప్రభాకర్ ,నూనె నాగన్న, పురుషోత్తం ,జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి ,వంగవీటి భరత్ చంద్ర, యాదా కిరణ్ కుమార్, కొండే రవికుమార్, ఇరుకుల చెన్నకేశవరావు,గుండా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివాలయ నూతన శిఖర ప్రతిష్ట మహోత్సవం



**విశ్వంభర, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డుకు ఉన్న ఓంకారేశ్వర నిలయ ప్రాంగణం (పాటి మీద) ఎన్నో ఏళ్లుగా నెలకొని ఉన్న శ్రీ పార్వతి రామలింగే శ్వర స్వామి శివాలయం నూతన శిఖర ప్రతిష్ట మహోత్సవము ను భక్తుల దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు శివ తెలిపారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు బుధవారం రోజున ఉదయం 8 గం.లకు వరంగల్ జిల్లా కేంద్రంలో ఉన్న భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆగమ సామ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఈ ప్రతిష్ట మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము , మాత్రుక పుజానాం , నవగ్రహ ఆరాధన మహా మృత్యుంజయ హవనం , రుద్ర హోమము, అఘోర హోమము, శాంతిహోమము ,మహా పూర్ణాహుతి, శిఖరాభిషేకము, ఆశీర్వచనము, తదితర పూజా కార్యక్రమాలు ప్రసాద వితరణ జరుగుతాయని చెప్పారు. అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాతలు పత్తి సమ్మయ్య, పత్తి చిలకమ్మా లు శివ తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.



## రానున్న ఎన్నికలపై పార్టీ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం

**విశ్వంభర, త్రిపురారం :** త్రిపురారం మండల కేంద్రం లోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రానున్న స్థానిక ఎన్నికల పై దిశా నిర్దేశం చేయడం జరిగింది. పార్టీని ఇంకా పటిష్టం చేసి విజయ పరంపరలో ఎలా ముందుకు తీసుకుపోవాలో ఎలాంటి కార్యాచరణ చేపట్టాలని అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల అడహక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకట చారి, పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయినా వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, పెద్దవురా మాజీ ఎంపీపీ సలహాదారులు చెన్ను సుందర్ రెడ్డి, అనుముల శ్యామ్ సుందర్ రెడ్డి,అనుముల శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ,జంగిలి శ్రీనివాస్,పొలగాని నర్సింహా గౌడ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా భూక్యా సంజీవ నాయక్



**విశ్వంభర, అనంతగిరి :** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా అనంతగిరి మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన భూక్యా సంజీవ నాయక్ నియమితులయ్యారు. బుధవారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు జాగృతి కండువా కప్పి జిల్లా అధ్యక్షుడిగా నియమింపజేశారు. ఈ మేరకు భూక్యా సంజీవ నాయక్ మాట్లాడుతూ జాగృతి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భూక్యా సంజీవ నాయక్ సమక్షంలో పలువురు మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు జాగృతిలో చేరారు. ఆయన ఆధ్వర్యంలో పలు గ్రామాలు, మండలాలకు కమిటీలను నియమించారు.

## ఎండీఆర్ ఫౌండేషన్‌కు మరో అవార్డు

**విశ్వంభర, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ బాచుపల్లి ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గేమ్ చేంజర్ అవార్డు 2025 కార్యక్రమంలో ఏం డి ఆర్ ఫౌండేషన్ కు గేమ్ చేంజర్ అవార్డు ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సుధన్ సంస్థ తరపున అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఏం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ప్రోత్సాహం మరియు కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సహకారంతో ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నదని, ఫౌండేషన్ చేపట్టిన ముఖ్యమైన సేవలలో గుర్తు తెలియని మృతదేహాల దహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆర్థికంగా బలహీనులైన విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, అలాగే ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా, నిత్యావసర సరుకులు మరియు మానసిక మద్దతు వంటి సేవలు మరెన్నో అందిస్తున్నామన్నారు. ఈ అవార్డు మా సేవా కార్యక్రమాల పట్ల సమాజం చూపిన అంగీకారానికి నిదర్శనమని వారు అన్నారు. ఈ అవార్డు ఏం డి ఆర్ ఫౌండేషన్ కి అందించి మా బాధ్యతను మరింత పెంచిందనీ, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజ ఉపయోగ సేవలతో ముందుకు సాగుతామని వారు అన్నారు.



## పాక్ ఉగ్రవాదం వదిలిపెట్టేవరకు

# సింధూ జలాల ఒప్పందం నిలిపివేత: జైశంకర్

**విశ్వంభర, నేషనల్ బ్యూరో :** పహల్గాం ఉగ్ర దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులిచ్చిన భారత్.. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేసి పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని వదిలి పెట్టేవరకు ఆ నిలిపివేత కొనసాగుతుందని బుధవారం రాజ్యసభలో విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మరోసారి తేల్చిచెప్పారు. ఈ ఒప్పందం కుదుర్చుకొన్న సమయంలో అధికారంలో ఉన్నవారు భారత రైతుల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని దుయ్యబట్టారు. అలాగే గత కాంగ్రెస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలను తప్పుపట్టారు. ‘‘60 ఏళ్లపాటు మాజీ ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దలేమని చెప్తూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చూపించింది. అందుకు ఉదాహరణలే.. ఆర్టికల్ 370 రద్దు. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం’’ అని వెల్లడించారు. అలాగే పహల్గాం దాడికి కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను తన నివేదికలో ఐరాస తొలిసారి ప్రస్తావించిందని జైశంకర్ వెల్లడించారు.



1960లో భారత్, పాక్‌ల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దాంతో సింధూ నదితో పాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది . ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపై ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!అయితే ఏ దేశంతో కుదుర్చుకున్న ఒప్పందాన్నైనా రద్దు చేసుకొనే హక్కు భారత్ (India)కు ఉంటుంది. అంతర్జాతీయ ఒప్పందాలకు సంబంధించిన వియన్నా ఒప్పందంపై భారత్ సంతకం చేయలేదు. కాబట్టి పాక్ ఏ కోర్టుకు వెళ్లినా, అంతర్జాతీయ సంస్థకు వెళ్లినా వారు ఎటువంటి తీర్పు ఇచ్చినా అది భారత్‌కు వర్తించదు.



బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ సాయిబాబా గుడి రోడ్డు సీ.సీ.రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన నేపథ్యంలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుమన్ గౌడ్,అనిల్ చౌదరి,సతీశ్ యాదవ్,సుధాకర్ యాదవ్,కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు , కాలనీ కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

- విశ్వంభర,ఎల్బీనగర్

## రేషన్ కార్డుల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళీ క్రిష్ణ**

**విశ్వంభర, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం హర్షణీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి క్రిష్ణా (చిన్న ముదిరాజ్)అన్నారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...రేషన్ కార్డుల జారీ నిరంతరంగా జరిగే పక్రియ అని, అర్హులై ఉండి కార్డు రాని వారు ఆందోళన చెందవద్దని సమీపంలోని మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పదేళ్ల తర్వాత ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డుల లో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం వారి భవిష్యత్తుకు భరోసా నివ్వడం ఎంతో అభినందనీయమన్నారు.అందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకు తీసుకుపోయి ప్రజలకు వివరించి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలతో పాటు సర్పంచ్లను మెజార్టీ స్థానాల లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించి



కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

## వృద్ధ దంపతుల ఫిర్యాదు స్వీకరించిన ఎమ్మెల్యే

**రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి : మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**విశ్వంభర, మిర్యాలగూడ :** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే "ప్రత్యేక ప్రజావాణి" కార్యక్రమంలో రెండవ వారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పలు శాఖల ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చేరుకొని ఫిర్యాదులు అందజేశారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతుల వద్దకు నేరుగా ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు ఆలకించి ఫిర్యాదును స్వీకరించారు. ఫిర్యాదుదారులకు 15 రోజుల్లో సమస్యను పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గత ప్రభుత్వాల కంటే ముందుగానే సాగు నీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించు కుందన్నారు. ఎరువుల కొరత లేకుండా,బ్లాక్ మార్కెట్ ధరలు వెళ్లకుండా దుకాణదారులు రైతులను ఇబ్బందుల గురి



చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. తమ సమస్య ఏదైనాప్పటికీ ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయని. సమస్య చెప్తే దరఖాస్తులు వారే నింపి 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల్లో కూడా జవాబుదారితనం సామాన్యులకు మేలు జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.



## కేవీకేను సందర్శించిన తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు

**విశ్వంభర, త్రిపురారం :** త్రిపురారం మండల కేంద్రంలోని కృష్ణ విజ్ఞాన కేంద్రం కంపసాగర్ ను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం యాకాద్రి బుధవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రదర్శన క్షేత్రాలు సందర్శించి కెవికె శాస్త్రవేత్తలకు సూచనలను ఇచ్చారు. కె వి కె లో జరిగిన వ్యవసాయం మరియు ఉద్యాన పంటల ఎగుమతి అవకాశాలపై ఏ పీ ఈ డి ఏ వారి సహకారంతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరై రైతులకు నాణ్యమైన ఉత్పత్తుల ఎగుమతి ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. తదనంతరం వివిధ గ్రామాల్లో కే వీ కే నిర్వహిస్తున్న అధిక సాంద్రత పద్ధతి లోని ప్రతి సాగును పరిశీలించి రైతులకు అలాగే శాస్త్రవేత్తలకు తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా తిప్పర్తి గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగు యొక్క క్షేత్రాన్ని పరిశీలించారు. అలాగే త్రిపురారం మరియు మర్రిగూడ గ్రామాలలో నేరుగా విత్తిన వరి సాగు యొక్క క్షేత్రాలను పరిశీలించి రైతుల యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్ కుమార్ శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, హిమబిందు, రాములమ్మ, కె.వి.కె సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్టుబడుల కోసం ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటి?: ఏపీ హైకోర్టు



**విశ్వంభర, అమరావతి:** పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని సూచించింది. విశాఖలో టీసీఎస్‌కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. ‘‘రాష్ట్రాభివృద్ధి ప్రారంభ దశలో ఉంది. టీసీఎస్‌ను ఆకర్షించేందుకు నామమాత్రపు ధరతో ప్రభుత్వం భూమిని కేటాయించి ఉండొచ్చు. ఎంత రేటుతో కేటాయిస్తున్నారనేది కాదు.. ఆ సంస్థ రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలి. టీసీఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతోంది. ఐటీ వృద్ధితో హైదరాబాద్, బెంగళూరు ఎలా ఉన్నాయో చూస్తున్నాం కదా’’ అని హైకోర్టు వ్యాఖ్యానించింది. లీజు పద్ధతిలోనే టీసీఎస్‌కు 21.16 ఎకరాలను భూమిని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) హైకోర్టుకు తెలిపారు. భూమిని విక్రయిస్తున్నామన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. భూ కేటాయింపులు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని.. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

## లిక్కర్ స్కామ్ డబ్బులు దాచిన మేనేజ్మెంట్

# ఏ ముఖంతో విద్యార్థులకు మోరల్ చెప్తారు?

**వర్ధమాన్ కాలేజ్ ఎదుట ఏబీవీపీ ఆందోళన**

**ఇంజినీరింగ్ కాలేజ్ పేరును మార్చాలని ఏబీవీపీ డిమాండ్**

**విశ్వంభర, శంషాబాద్ :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారులో ఉన్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుట సోమవారం ఏబీవీపీ కార్యకర్తలు భారీ ఆందోళన చేపట్టారు. లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన డబ్బులు ఫార్మ్‌హౌస్‌లో దాచిన విషయం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో కాలేజ్ మేనేజ్మెంట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కోకన్వీనర్ కోటిప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాల్సిన గురువులే అక్రమ లిక్కర్ స్కామ్ డబ్బులు దాచిన చోటుగా తమ ఫార్మ్‌హౌస్‌లను ఉపయోగించుకుంటే, విద్యార్థులకు ఏ నైతిక బోధన ఇస్తారు?” అంటూ మేనేజ్మెంట్‌ను నిలదీశారు.

"లిక్కర్ స్కాం మాఫియాలో మేనేజ్మెంట్ పాత్ర?" కాలేజ్ మేనేజ్మెంట్‌కి చెందిన జితేందర్ రెడ్డి పేరు తెరపైకి రావడం, ఆయన ఫార్మ్‌హౌస్‌లో స్కాంలో వచ్చిన డబ్బులు దాచిన అంశంపై స్పష్టత ఇవ్వాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. మీరు విద్యాప్రమాణాలు నేర్పుతున్నారా, లేక లిక్కర్ వ్యాపారం చేస్తున్నారా?” అంటూ కోటి ప్రదీప్ ప్రశ్నించారు.

**“కాలేజ్ పేరును మార్చాలి” – డిమాండ్**

ఇలాంటి మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ పేరును వెంటనే తొలగించాలనే డిమాండ్‌తో "వీ వాంట్ జస్టిస్" నినాదాలతో విద్యార్థులు బోర్డు ఎదుట ఆందోళనకు దిగారు. వారిలో కొందరు రోడ్డును దిగబడి తొలగించేందుకు ప్రయత్నించగా, అక్కడకు చేరుకున్న పోలీసులు విద్యార్థులను అడ్డుకుని నియంత్రించారు.

తీరు మార్చుకోకపోతే... పెద్ద ఎత్తున పోరాటాలు




కాలేజ్ మేనేజ్మెంట్ తీరులో మార్పు రాకపోతే... రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి బెద్ద స్థాయిలో ఆందోళనలు చేయనున్నట్టు ఏబీవీపీ హెచ్చరించింది. విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసింది.



## బీఆర్ఎస్ నాయకులది ఓర్వలేనితనం

**విశ్వంభర, సిద్దిపేట :** జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ సారథ్యంలో పేదలకు మేలు జరుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. సిద్దిపేటలో హరీశ్ రావు దుకాణం త్వరలో బంద్ కాబోతుందని చెప్పారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హరీశ్ రావు అగ్రకుల అహంకార మాటలు తగ్గించుకోవాలన్నారు. మంత్రి వివేక్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మామా అల్లుండ్లు 30ఏండ్లుగా సిద్దిపేటను దోచుకుని తింటున్నారని చెప్పారు. మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేశ్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, గొట్టిపర్తి చందు, మంద శ్రీకాంత్, మెట్ల అజయ్, బెజ్జంకి అనిల్, వేణుగోపాల్, మల్లేశ్, సంపత్, ఏగుర్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి

**- జాగృతి రాష్ట్ర నేత డా.శ్రీకాంత్ గౌడ్**



**విశ్వంభర, ఇనుగుర్తి :** బీసీ బిల్లు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో పెట్టాల్సిందేనని, పిల్లుపై బిజెపి కాంగ్రెస్ లు జంధ్రవైఖరి అవలంబిస్తున్నాయని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారానికి చెందిన జాగృతి స్టేట్ లీడర్ డా.నల మాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ సెషన్స్ లో బిల్లు పెట్టాలన్న డిమాండ్ తో ఆగస్ట్ మొదటి వారం 4,5,6,7 తేదీ లలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిరవధిక నిరాహార దీక్ష చేయనున్న పోస్టర్ను కవిత నివాసంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోయి బీసీ బిల్లు ఆమోదానికి కేంద్రం పైన వత్తిడి పెంచాలని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేసారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



**విశ్వంభర, ఆమనగల్లు:** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము అన్నారు. బుధవారం పట్టణ కేంద్రానికి చెందిన పద్మ భాస్కర్ దంపతుల నూతన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ మరియు మగ్గం వర్క్స్ నూతన షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి శ్వేత రాము మాట్లాడుతూ మహిళలు స్వయం కృషితో తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళలు ఉన్నతమైన లక్ష్యం వైపు దృష్టి సారించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా వ్యాపార, ఉద్యోగాల్లో సత్తా చాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, పూల శ్రీను, పూసలి భాస్కర్, శ్రీను నాయక్, తారా సింగ్ నాయక్, భూపతి రెడ్డి, మీసాల రమేష్, ఆనంద్, మీసాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే

**విశ్వంభర, సిద్దిపేట :** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు గరిపల్లి రాములు అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు జేసి ఆర్థికంగా భ్రష్టు పట్టించిందని చెప్పారు. రేషన్ కార్డుల మంజూరుపై హర్షం వ్యక్తంచేస్తూ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రులకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేదలందరికీ లబ్ధి చేకూరుతుందని, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరుతో పేదల కండ్లల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్, రాఘవాపూర్ గ్రామ అధ్యక్షుడు బీట్ల వెంకట్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గ్యార రఘుపతి, ఎస్సీ సెల్ జిల్లా ఇన్‌ఛార్జి రమేశ్, కిసాన్ మండల అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నరహరి, పుల్లూరు కనకయ్య గౌడ్, ఫిషర్‌మెన్ రాష్ట్ర కార్యదర్శి గౌటి బాబేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్

# టోర్నీ నుంచి వైదొలిగిన భారత్..

### ఫైనల్‌కు పాకిస్థాన్




విశ్వంభర, స్పోర్ట్స్‌: ప్రపంచ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీనుంచి భారత జట్టు అధికారికంగా వైదొలిగింది. టోర్నీలో భాగంగా బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానం వేదికగా జులై 31న భారత్, పాకిస్థాన్ (India Vs Pakistan) మధ్య సెమీ ఫైనల్ జరగాల్సి ఉంది. అయితే, ఇటీవల ఇరుదేశాల మధ్య ఉద్రికత్తలు నెలకొనడంతో పాక్ జట్టుతో ఆడటానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. దీంతో టోర్నీ నుంచి భారత్ నిష్క్రమించినట్లయింది. ఈ క్రమంలో పాకిస్థాన్ నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ టోర్నీలో లీగ్ దశలో కూడా పాకిస్థాన్‌తో భారత్ ఆడకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేసి ఇరుజట్లకూ చెరో పాయింట్ ఇచ్చారు. యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టు.. వెస్టిండీస్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో నెగ్గి పాయింట్ల పట్టికలో నాలుగో ప్లేస్ దక్కించుకుని సెమీస్‌కు చేరుకుంది. ఇక, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య మరో సెమీ ఫైనల్ జరగనుంది. ఆగస్టు 2న జరిగే ఫైనల్ కూడా ఎడ్జ్‌బాస్టన్ మైదానమే ఆతిథ్యమివ్వనుంది. అంతకుముందు భారత్, పాక్ సెమీస్ మ్యాచ్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలుగుతున్నట్లు టోర్నీ స్పాన్సర్ ఈజ్‌మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ పిట్టి సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.

## ఇలాంటి సిరీస్ చూడలేదు.. పిచ్ విషయంలో ఎందుకింత గొడవ?: శుభ్‌మన్ గిల్



విశ్వంభర, స్పోర్ట్స్‌: లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జులై 31 నుంచి ఐదో టెస్టు మొదలుకానుంది. ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు సన్నద్ధమవుతున్నాయి. అయితే, ప్రాక్టీస్ సందర్భంగా టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ , ఓవల్ చీఫ్ క్యురేటర్ లీ ఫోర్టిస్‌కు మధ్య ఘర్షణ తలెత్తింది. ఇద్దరి మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. పిచ్‌కు 2.5 మీటర్ల దూరంలో ఉండాలని టీమ్ఇండియా కోచింగ్ బృందానికి మైదానం సిబ్బంది చెప్పడమే అందుకు కారణం. ఈ వ్యవహారంపై బుధవారం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడాడు. పిచ్‌కు 2.5 మీటర్ల దూరం ఉండాలని నిబంధనేమీ లేదని పేర్కొన్నాడు. “నాకు గుర్తున్నంత వరకు అలాంటి సూచన లేదు (పిచ్‌కు 2.5 మీటర్ల వెనుక ఉండటం గురించి). రబ్బరు స్పైక్‌లు (సాధారణ షూస్) ధరించి లేదా చెప్పులు లేకుండా పిచ్‌ను దగ్గరగా చూడటం తప్పేమీ కాదు. నిన్న క్యురేటర్ వారిని ఎందుకు ఆపారో.. ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. కానీ, ఈ సిరీస్‌లో మేం నాలుగు మ్యాచ్‌లు ఆడాం. ఎవరూ మమ్మల్ని ఆపలేదు. మాకు ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. చాలాసార్లు పిచ్‌లను దగ్గర నుంచి చూశాం. అయితే, ఇప్పుడు పిచ్ విషయంలో ఇంత గొడవ ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. కెప్టెన్, కోచ్‌లకు పిచ్‌ను నిశితంగా పరిశీలించే హక్కు ఉంది.

ఇలాంటి సిరీస్ చూడలేదు..

సిరీస్‌లో అతి ముఖ్యమైన విషయం ఏంటంటే అన్ని మ్యాచ్‌లు ఐదో రోజు చివరి సెషన్ వరకు జరిగాయి. ఇలానాలుగు మ్యాచ్‌లు చివరి వరకు జరిగిన సిరీస్‌ను చూడలేదు. రెండు జట్లు ఇంత కఠినమైన క్రికెట్ ఆడుతున్నప్పుడు మరో మ్యాచ్‌కు మూడు రోజుల విరామం చాలా తక్కువ సమయం. అయితే, ప్రతి మ్యాచ్ తర్వాత ఐదారు రోజుల సమయం ఇస్తే సిరీస్ ముగియడానికి చాలా రోజులు పడుతుంది. అందుకే ఇరుదేశాల బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయని భావిస్తున్నా. ఈ మ్యాచ్ కోసం అర్షదీప్ సింగ్‌ను సిద్ధంగా ఉండమని కోరాం. కానీ సాయంత్రం పిచ్‌ను చూసిన తర్వాత ప్లేయింగ్ ఎలెవన్‌పై నిర్ణయం తీసుకుంటాం” అని గిల్ పేర్కొన్నాడు.

## భారత్‌తో ఐదో టెస్టుకు బెన్ స్టోక్స్ దూరం..

# ఇంగ్లాండ్ తుది జట్టులో నాలుగు మార్పులు



విశ్వంభర, స్పోర్ట్స్‌: ఇంగ్లాండ్, భారత్ మధ్య గురువారం నుంచి ఐదో టెస్టు మొదలుకానుంది. లండన్‌లోని కెన్నింగ్ టన్ ఓవల్ మైదానం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌తోనే సిరీస్ ఫలితం తేలనుంది. ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే. టీమ్ఇండియా (%ఋఘఎ ×అఒఋ%) మ్యాచ్‌లో గెలిస్తేనే సిరీస్‌ను 2-2తో సమం చేస్తుంది. ఈ కీలక పోరు కోసం ఇంగ్లాండ్ ఒక రోజు ముందుగానే తుది జట్టును ప్రకటించింది. కుడి భుజం గాయం కారణంగా కెప్టెన్ బెన్ స్టోక్స్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆతిథ్య జట్టుకు ఇది గట్టి దెబ్బే. ఇప్పటివరకు జరిగిన నాలుగు టెస్టుల్లో స్టోక్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేశాడు. 140 ఓవర్లు వేసి 17 వికెట్లతో సిరీస్‌లో టాప్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో ఏడు ఇన్నింగ్స్‌ల్లో 304 పరుగులు చేశాడు. డ్రాగా ముగిసిన నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 198 బంతుల్లోనే 141 పరుగులు చేశాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో స్టోక్స్ ఐదు వికెట్లు (5/72) పడగొట్టాడు. ఐదో టెస్టులో ఓలీ పోప్ ఇంగ్లాండ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మొత్తం మీద భారత్‌తో చివరి టెస్టు కోసం తుది జట్టులో ఇంగ్లాండ్ నాలుగు మార్పులు చేసింది. ఆల్‌రౌండర్ లియామ్ డాసన్, పేసర్లు జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్‌ను కూడా తుది జట్టు నుంచి తప్పించారు. జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చారు.

భారత్‌తో ఐదో టెస్టు.. ఇంగ్లాండ్ తుది జట్టు ఇదే..

జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్‌కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.

## టీ20ల్లో అగ్రస్థానంలోకి దూసుకొచ్చిన అభిషేక్ శర్మ..

# టెస్టుల్లో టాప్‌లోనే బుమ్రా, జడేజా




విశ్వంభర, స్పోర్ట్స్‌: ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్, ఓపెనర్ అభిషేక్ శర్మ అగ్రస్థానానికి దూసుకొచ్చాడు. ఆసీస్ ఆటగాడు ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగైన అభిషేక్ (829) టాప్‌లో నిలిచాడు. విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్ తర్వాత పొట్టి ఫార్మాట్‌లో నంబర్ వన్ ర్యాంక్ అందుకున్న మూడో భారత బ్యాటర్‌గా అభిషేక్ ఘనత సాధించాడు. ఏడాది నుంచి టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్.. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. ఫలితంగా అతను ఒక స్థానం దిగజారి రెండో ప్లేస్‌కు పడిపోయాడు. ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. రిషభ్ పంత్ ఒక స్థానం మెరుగై ఏడో ర్యాంక్‌లో నిలవగా.. యశస్వి జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌కు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ప్లేస్‌లో నిలిచాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మాంచెస్టర్ టెస్టులో సెంచరీ చేసిన జడేజా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి 29వ స్థానానికి దూసుకొచ్చాడు. బౌలింగ్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. టాప్-10లోనూ ఎలాంటి మార్పులు లేవు.

## గిల్ ‘కెప్టెన్సీ’పై ఎప్పుడూ నాదదే మాట: అశ్విన్




విశ్వంభర, స్పోర్ట్స్‌: సారథిగా తొలి టెస్టులోనే అద్భుతమైన పనితీరు కనబరిచిన శుభ్‌మన్ గిల్‌పై రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించాడు. అదే సమయంలో తాను ఇంతకుముందు చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నాడు. తన ‘యాష్ కీ బాత్’ యూట్యూబ్ ఛానల్‌లో అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గిల్ సారథ్యం తీరు తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు. “శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా చేస్తూ ప్రకటన వచ్చినప్పుడు.. మరెవరినైనా పరిశీలించాల్సిందని నేను చెప్పా. ఇప్పటికీ నేను అదే మాటకు కట్టుబడి ఉంటా. గిల్‌ను ఒకటి లేదా రెండేళ్లపాటు ఎవరికిందైనా ఉంచి సారథిగా మరింత మెరుగయ్యేలా చూస్తే ఇంకా బాగుంటుంది. ఎందుకంటే గిల్‌కు నేరుగా ఛాన్స్ వచ్చింది. అప్పటివరకూ అతడికి ఇలాంటి బాధ్యతలు నిర్వర్తించిన గొప్ప అనుభవం లేదు. అండర్-19లో కెప్టెన్సీ చేయలేదు. పృథ్వీషా నాయకత్వంలో ఆడాడు. గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వచ్చాడు. కానీ, అంతకుముందు హార్దిక్ పాండ్య సారథ్యంలో ఆడిన విషయం మరువకూడదు. ఇప్పుడు టీమ్ఇండియాకు నాయకత్వం వహిస్తున్నాడు. తొలి రెండు టెస్టుల్లో అద్భుతంగా ఆడాడు. మళ్లీ మూడో మ్యాచ్‌లో తడబాటుకు గురయ్యాడు. మళ్లీ నాలుగో టెస్టులో తీవ్ర ఒత్తిడి ఉన్నాసరే సెంచరీ కొట్టిన తీరు అభినందనీయం. అతడు ఆడిన విధానం నాకు మేలుకొలుపు లాంటిదే. బ్యాటింగ్ చేసేటప్పుడు తాను సారథి అనే భావనను మైండ్‌లోకి ఎక్కించుకోకుండా ఆడతాడు. తొలి టెస్టు సిరీస్‌లో ఇప్పటికే 700ం పరుగులు చేశాడు. తప్పకుండా గావస్కర్ రికార్డును కొల్లగొట్టేస్తాడని భావిస్తున్నా. గిల్‌కు ఆ అర్హత ఉంది” అని అశ్విన్ వెల్లడించాడు.

కోచ్ - క్యురేటర్ మధ్య వాగ్వాదంపై..

“ఓవల్ టెస్టుకు ముందు భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, పిచ్ క్యురేటర్ మధ్య జరిగిన వాగ్వాదం వీడియో చూశా. అప్పుడు నాకు ఒకటే అనిపించింది. ‘బాస్.. మీరేం చేస్తున్నారు? భారత జట్టుతో ఇలా ఆడాలని కోరుకోవద్దు. ఇలాంటప్పుడు టీమ్ఇండియా ఇంకాస్త దూకుడుగా వ్యవహరిస్తుంది. బీస్ట్‌గా మారిపోయే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే మనం ఇలాంటివి చూశాం. ‘మంకీగేట్’ తర్వాత జరిగిన టెస్టులో చాలా దూకుడుగా ఆడాం. గబ్బాలోనూ ఏం జరిగిందో తెలుసు. విరాట్ సారథిగా ఉన్నప్పుడు ‘60 ఓవర్లు’ నరకం కనిపించాలని చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తున్నాయి” అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

# టాప్ టెన్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడీ రీఎంట్రీ!



విశ్వంభర, స్పోర్ట్స్‌: బీడబ్ల్యూఎఫ్ పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి, చిరాగ్ శెట్టి తిరిగి టాప్ టెన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఏసియన్ గేమ్స్ ఛాంపియన్స్ అయిన ఈ జోడీ.. ఇటీవల జరిగిన చైనా ఓపెన్ సెమీస్‌లో నిష్క్రమించింది. తాజా ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు మెరుగు పరచుకొని పదో స్థానానికి చేరింది. పురుషుల సింగిల్స్‌లో భారత టాప్ స్టార్ లక్ష్యసేన్.. 54,442 పాయింట్లతో 17వ ర్యాంకుకు చేరుకున్నాడు. హెచ్ఎస్ ప్రణయ్ కూడా రెండు స్థానాలు మెరుగై 40,336 పాయింట్లతో 33వ ర్యాంకుకు చేరాడు. మహిళల సింగిల్స్‌లో 17 ఏళ్ల ఉన్నతి హుడా నాలుగు స్థానాలు మెరుగై తన కెరీర్ బెస్ట్ 31వ ర్యాంకుకు చేరుకుంది. స్టార్ షట్లర్ పీవీ సింధు 15వ ర్యాంకులో కొనసాగుతోంది. మహిళల డబుల్స్‌లో ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీ 11వ ర్యాంకులో ఉండగా.. తనీషా క్రాస్టో-అశ్వినీ పొన్నప్ప జోడీ రెండు స్థానాలు మెరుగై 45వ ర్యాంకుకు చేరుకుంది.

## రెండోరోజూ లాభాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎల్అండ్‌టీ మెరుగైన త్రైమాసిక ఫలితాలు వెలువరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. సూచీలను కూడా ఎల్అండ్‌టీ ముందుండి నడిపించింది. అదే సమయంలో వడ్డీ రేట్లపై నేడు అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనుండడం, భారత్- అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం వంటి కారణాలతో సూచీలు ఓ మోస్తరు శ్రేణికే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఉదయం 81,594.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,337.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,187.06 - 81,618.96 మధ్య కదలాడింది. చివరికి 143 పాయింట్ల లాభంతో 81,481.86 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 33.95 పాయింట్ల లాభంతో 24,855.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటెర్నల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## పీ అండ్ జీ సీఈఓగా భారతీయ సంతతి వ్యక్తి

### జనవరి 1న బాధ్యతలు స్వీకరించనున్న శైలేశ్ జెజురికర్



విశ్వంభర, ఢిల్లీ: మరో బహుళజాతి కంపెనీ (ఎమ్ఎన్‌సీ)కి సారథిగా భార తీయ సంతతి వ్యక్తి నియమితులయ్యారు. అమెరికా ఎఫ్ఎమ్‌సీజీ దిగ్గజం ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్ (పీ అండ్ జీ) కంపెనీ తన తదుపరి ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా శైలేశ్ జెజురికర్(58)ను తీసుకుంది. 2026 జనవరి 1న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ఈయన ఐఐఎమ్ లఖ్‌నవూ పూర్వ విద్యార్థి. ఆరేళ్లుగా సీఓఓ స్థానంలో..‘గత ఆరేళ్లుగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీఓఓ)గా ఉన్న శైలేశ్.. ప్రస్తుత ప్రెసిడెంట్, సీఈఓజాన్ మోలర్‌స్థానాన్ని భర్తీ చేస్తారు. ఈ ఏడాది అక్టోబరులో జరిగిన వార్షిక వాటాదార్ల సమావేశంలో డైరెక్టర్‌గా ఎన్నిక కావడానికి సైతం శైలేశ్‌ను నామినేట్ చేసినట్లు’ కంపెనీ తెలిపింది. 2026 జనవరి 1న కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా మోలర్ మారతారు. బోర్డు డైరెక్టర్లకు నేతృత్వం వహించడంతో పాటు, సీఈఓకు కంపెనీ వ్యవహారాల్లో సలహాలిస్తారు. పీ అండ్ జీకి ఏరియల్, టైడ్, విస్పర్, ఓలే, జిలెట్, యాంబిప్యూర్, పాంపర్స్, పాంటీన్, ఓరల్-బి, హెడ్ అండ్ షోల్డర్స్, విక్స్ వంటి బ్రాండ్లున్నాయి. ఓటిస్ ఎలివేటర్ బోర్డు సభ్యుడిగానూ శైలేశ్ ఉన్నారు.

స్థిరమైన ఫలితాలతోనే..

‘పీ అండ్ జీ నాయకత్వ బృందంలో శైలేశ్ ఎప్పటి నుంచో భాగంగా ఉన్నారు. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో కంపెనీ వ్యాపారాల్లో ఎంచదగ్గరీతిలో పాలుపంచుకున్నారు. ఆయన నేతృత్వం వహించిన ప్రతి వ్యాపారంలో బలమైన ఫలితాలను స్థిరంగా అందించగలిగారు. ఆయన నేతృత్వంలో కంపెనీ మరిన్ని ప్రయోజనాలను పొందగలద’ని పీ అండ్ జీ బోర్డు లీడ్ డైరెక్టర్ జో జిమెనెజ్ అన్నారు.

ఇదీ ప్రస్థానం..

పీ అండ్ జీలో 1989లో శైలేశ్ చేరారు. 2014 నుంచి కంపెనీ అంతర్జాతీయ నాయకత్వ బృందంలో సభ్యుడిగా ఉన్నారు. వేర్వేరు సీనియర్ నాయకత్వ స్థానాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాల్లో అంతర్జాతీయ ఫ్యాబ్రిక్ కేర్, హోమ్‌కేర్ వంటి పలు వ్యాపారాల బలోపేతంలో ఆయన సహాయం చేశారు. సరఫరా వ్యవస్థ, ఐటీ, గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్‌లో కార్యకలాపాలు, సరికొత్త వ్యూహాల అభివృద్ధిలో పాలుపంచుకున్నారు.

ఇది నాకు దక్కిన గౌరవం: ‘పీ అండ్ జీకి సీఈఓగా సేవలందించడం గౌరవంగా భావిస్తా. మా సిబ్బంది, బ్రాండ్లు, సామర్థ్యాలు కలిసి భవిష్యత్ వృద్ధికి, విలువ జోడింపునకు ఊతమిస్తాయన్న విశ్వాసం నాకుంద’ని జెజురికర్ అన్నారు.

అన్నిటా..అంతటా భారతీయం: భారత సంతతి వ్యక్తులు బహుళ జాతి కంపెనీలకు అధిపతులుగా మారిన వారిలో సత్యానాదెళ్ల(మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈఓ), సుందర్ పిచాయ్(గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ), శంతను నారాయణ్ (ఆడోబ్ ఛైర్మన్, సీఈఓ), అరవింద్ కృష్ణ (ఐబీఎమ్ ఛైర్మన్, సీఈఓ), వసంత్ నరసింహన్ (నొవార్టిస్ సీఈఓ), రేష్మ కెవాల్‌రమణి (వర్టెక్స్ సీఈఓ), సంజయ్ మెహ్రోత్రా(మైక్రాన్ టెక్నాలజీ సీఈఓ), అనిరుధ్ దేవగణ్(కేడెన్స్ సీఈఓ), లీనా నాయర్(ఛానల్ గ్లోబల్ సీఈఓ) తదితరులున్నారు.

గత నెలలో యాపిల్ సీఓఓగా మొరాదాబాద్‌లో జన్మించిన సబిహ్ ఖాన్ నియమితులయ్యారు. తొలి భారతీయ గ్లోబల్ సీఈఓగా సంజీవ్ కటారియా నిలిచారు. గత నెలలో ఈయన ఆ సంస్థకు రాజీనామా చేశారు. అలాగే స్టార్‌బక్స్‌కు గతేడాదిలో సీఈఓగా వ్యవహరించిన లక్ష్మణ్ నరసింహన్ తర్వాత రెకిట్ బెన్‌కిసర్‌కు సీఈఓగా మారిన సంగతి విదితమే. ఇక పెప్సికోకు 12 ఏళ్లపాటు సీఈఓగా పనిచేసిన ఇంద్రానూయి 2018లో పదవీ విరమణ చేసిన విషయం విదితమే.

## ఈ ఏడాది 20,000 మంది ఫ్రెషర్ల నియామకం: ఇన్ఫోసిస్




విశ్వంభర, బిజినెస్ బ్యూరో: ప్రముఖ ఐటీ సేవల కంపెనీ ఇన్ఫోసిస్ బుధవారం కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాదిలోపు ఏకంగా 20,000 మంది ఫ్రెషర్ల నియామకాలు చేపడతామని వెల్లడించింది. ఈ మేరక కంపెనీ సీఈఓ సలీల్ పరేఖ్ చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇప్పటికే 17,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నట్టు పరేఖ్ తెలిపారు. దీనికి అదనంగానే మరో 20 వేల మంది కొత్త గ్రాడ్యుయేట్లను తీసుకుంటామని పేర్కొన్నారు. బుధవారం మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. కృత్రిమ మేధ(ఏఐ)లో స్కిల్స్‌ను పెంపొందించడంపై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించింది. అత్యంత వేగంగా మారుతున్న సాంకేతిక రంగంలో ముందంజలో కొనసాగేందుకు ఈ నియామకాలు ఉపయోగపడతాయి. ఇప్పటికే కంపెనీ ఏఐలో పెట్టుబడులు పెట్టిందని, అందుకోసం సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చిందని సలీల్ పరేఖ్ అన్నారు. ఇప్పటివరకు, కంపెనీ ఏఐ, సంబంధిత రంగాలలో వివిధ స్థాయిలలో సుమారు 2.75 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఏఐకి డీప్ ఆటోమేషన్, ఇన్‌సైట్స్ అవసరమవుతుంది. దానికి తగినట్టుగా స్కిల్స్ అవసరం. ఇటీవల దిగ్గజ ఐటీ సంస్థ టీసీఎస్ 12 వేల మందిని తొలగిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇన్ఫోసిస్ నిర్ణయం ఐటీ రంగంలో చర్చకు దారితీసింది.

# అబద్ధం చెప్పిన లోకేష్ కనగరాజ్..



సూపర్‌స్టార్ రజినీకాంత్ సినిమా వస్తోంది అంటే అభిమానుల్లో ఉత్సాహం ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా కాకుండా విదేశాల్లోనూ ఆయనకు కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్నారు. సినిమా టాక్ ఎలా ఉన్నా కూడా, తొలిరోజే థియేటర్ల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టించడం రజనీకి మాత్రమే చెల్లుతుంది. 2024లో 'వెట్టయాన్'తో అలరించిన రజినీకాంత్, ఇప్పుడు యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి చేసిన 'కూలీ'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. ఆగస్టు 14న వేలాది థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్ పిక్చర్స్ సిద్ధమవుతోంది. అయితే అదే రోజున ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మల్టీస్టారర్ మూవీ 'వార్ 2' కూడా విడుదలవుతోంది. ఈ రెండు భారీ సినిమాలు ఒకే రోజు విడుదల కావడం, బాక్సాఫీస్ వద్ద ఏ సినిమా పైచేయి అవుతుందో అనే ఉత్కంఠను పెంచుతోంది.

సాధారణంగా సినిమా విడుదలకు ముందు ట్రైలర్ విడుదల చేయడం ప్రమోషన్స్‌లో భాగం అనే విషయం తెలిసిందే. అయితే 'కూలీ'కు దర్శకుడు లోకేష్ కనగరాజ్ ట్రైలర్ విడుదల చేయకుండా, డైరెక్ట్‌గా సినిమాను థియేటర్లో చూసి ఎంజాయ్ చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ స్టేట్‌మెంట్ అభిమానులకి కొంత నిరాశ కలిగించింది. అయితే తాజాగా మేకర్స్ నిర్ణయం మార్చుకుని, ఆగస్టు 2న ట్రైలర్‌ను రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. సోమవారం రాత్రి సన్ పిక్చర్స్ ట్వీట్ చేయడంతో రజినీ అభిమానుల్లో ఆనందం ఊపందుకుంది. ఈ సినిమా ఎల్‌సీయూ లో భాగంగా వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ఇటీవల వచ్చిన 'మోనికా' సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ పాటలో పూజా హెగ్డే కన్నా ఎక్కువగా మలయాళ నటుడు సాబిన్ షాహిర్ డ్యాన్స్ హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు థియేట్రికల్ రైట్స్‌ను రూ.44 కోట్లకు దగ్గుబాటి సురేష్‌బాబు, సునీల్ నారంగ్ కలిసి కొనుగోలు చేశారు. ఇది భారీ డీల్‌గా పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. 'కూలీ' సినిమాలో అక్కినేని నాగార్జున, సత్యరాజ్, శ్రుతి హాసన్ ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ ఒక స్పెషల్ క్యామియో రోల్ చేస్తుండటం మూవీపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. రజినీకాంత్ , ఎన్టీఆర్-హృతిక్ రోషన్.. ఆగస్టు 14న థియేటర్లలో అసలైన పోటీకి దిగబోతున్నారు. ఎవరు గెలుస్తారో చూడాలి.

# ఫ్యాషన్ ఈవెంట్‌లో తళుక్కుమన్న జాన్వీ





బాలీవుడ్ యంగ్ బ్యూటీ,అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఓ ఫ్యాషన్ ఈవెంట్‌లో తళుక్కున మెరిశారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరుగుతున్న హ్యుందాయ్ ఇండియా కౌచర్ వీక్ 2025లో సందడి చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ జయంతి రెడ్డి రూపొందించిన పింక్ కలర్ లెహంగాలో ర్యాంప్ వాక్ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

ఇక సినిమాల విషయానికొస్తే ఎన్టీఆర్ సినిమా దేవరతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ కపూర్.. ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో పాటు హోమ్‌బౌండ్, సన్నీ సంస్కారి కి తులసి కుమారి, పరమ్ సుందరి లాంటి బాలీవుడ్ సినిమాల్లో కనిపించనుంది.

# హరిహర వీరమల్లు సేఫ్ జోన్‌లోకి రావాలి అంటే...!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు'. ఈ మూవీ థియేటర్లలో మంచి హైప్‌తో దూసుకెళ్తోంది. జూలై 24న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, వసూళ్ల పరంగా బాగానే రాణిస్తోంది. ఫస్ట్ డేనే రూ.70 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే హైయెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచిన ఈ చిత్రం, రెండో రోజు నుంచి మాత్రం కాస్త వెనక్కి తగ్గింది. మూడో రోజు మళ్లీ ఊపందుకుంది. నాల్గో రోజుకు రూ.10 కోట్లకు మించి వసూళ్లు రాబట్టినట్టు సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, చిత్రం నాలుగు రోజుల్లో రూ.105 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. షేర్ పరంగా ఇది రూ.50 కోట్లకు పైగా ఉండొచ్చని అంచనా. అయితే, ఈ సినిమా బ్రేక్ కావాలి అంటే రూ.125-130 కోట్ల గ్రాస్ వసూళ్లు అవసరం. మరి ఆ లక్ష్యం చేరుకుంటుందా అన్నదే ఇప్పుడు పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. 51 శాతం రికవరీ చేసిన ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాలలో 78.30 కోట్లు రాబట్టింది. బ్రేక్ ఈవెన్ కావాలి అంటే 62.48 కోట్ల వసూళ్లు రాబట్టాల్సింది అని చెబుతున్నారు. సినిమా విడుదల తర్వాత వీఎఫ్ఎక్స్ పరంగా కొంత విమర్శలు ఎదురైన నేపథ్యంలో, మేకర్స్ ఫైనల్ వెర్షన్‌ను థియేటర్లకు పంపారు. కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేయడంతో పాటు, కొత్త విజువల్ ఎఫెక్ట్స్‌తో మళ్ళీ రిలీజ్ చేశారు. కొత్త వర్షెన్ అభిమానులని ఆకట్టుకుంటుంది. ఇక తెలుగు వెర్షన్ విజయవంతంగా ప్రదర్శితమవుతోంటే, హిందీ డబ్ వెర్షన్‌ను ఆగస్ట్ 1న విడుదల చేయనున్నారు.

బాలీవుడ్‌లో పవన్ ఫాలోయింగ్ దృష్ట్యా ఇది మంచి రీచ్ సాధించవచ్చని యూనిట్ ఆశిస్తోంది. జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, 17వ శతాబ్దం నేపథ్యంగా రూపొందగా, ఈ చిత్రంలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, బాబీ డియోల్ ప్రధాన విలన్‌గా ఆకట్టుకున్నారు. సునీల్, నాజర్, కబీర్ సింగ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మించగా, మొదట దర్శకత్వ బాధ్యతలు క్రిష్ చేపట్టినా, చివరకు జ్యోతికృష్ణ పూర్తిచేశారు. వచ్చే వారం హిందీ వెర్షన్ విడుదల కానుండగా, అక్కడ హిట్ టాక్ తెచ్చుకుంటే హరి హర వీరమల్లు బ్రేక్ ఈవెన్‌ను క్రాస్ చేయడం కష్టమేమీ కాదు.చూడాలి మరి ఏం జరుగుతుందో.!




# 35 ఏళ్లు వెనక్కి వెళ్లిన పవన్ కళ్యాణ్..



పవన్ కళ్యాణ్ చాలా రోజుల తర్వాత హరిహర వీరమల్లు అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ సంపాదించుకోగా, అభిమానులకి బాగా నచ్చేసింది. ఇక తాము సినిమా ద్వారా తాము అనుకున్నది చెప్పామని, మంచి విజయం సాధించినట్టు మేము భావిస్తున్నాము అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇక సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండని పవన్ కళ్యాణ్ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. పవన్ కళ్యాణ్ తన చిన్ననాటి కరాటే గురువు షిహాన్ హుస్సైని శిష్యుడిగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందిన విషయం తెలిసిందే. చెన్నైలోని షిహాన్ హుస్సైని ఆధ్వర్యంలోని కరాటే స్కూల్‌లో పవన్ శిక్షణ పొందారు. ఇటీవల ఈ ప్రముఖ గురువు కన్నుమూశారు. ప్రస్తుతం ఆస్కూల్‌ను పవన్‌కు సీనియర్ అయిన రెన్షి రాజా అవర్ నడుపుతున్నారు. చాలా సంవత్సరాల తర్వాత పవన్ కళ్యాణ్ ఆయనను తిరిగి కలవడం సంతోషంగా మారింది. ఈ సందర్భంగా పవన్ తన పాత గురువు, స్నేహితుడు అయిన రెన్షి రాజాతో కలిసి తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో పంచుకున్నారు. 35 ఏళ్ల తర్వాత తిరు రెన్షి రాజా అవర్‌ని తిరిగి కలవడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది. ఆయన 1990లో నాకు సీనియర్. అప్పట్లో ఆయన బ్లాక్ బెల్ట్ సాధించారు, నేను గ్రీన్ బెల్ట్‌లో ఉన్నాను. ఇప్పుడు మా కరాటే స్కూల్‌కు ఆయన నాయకత్వం వహిస్తున్నారని తెలిసి గర్వంగా ఉంది. షిహాన్ హుస్సైని గారి దార్శనికతను ఆయన అంకితభావంతో ముందుకు తీసుకెళ్తున్నారు.

షిహాన్ హుస్సేనితో మా దీర్ఘకాల అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం, మార్షల్ ఆర్ట్స్ పట్ల మాకున్న ఉమ్మడి అభిరుచిని చర్చించడం వల్ల అనేకపాత జ్ఞాపకాలను తిరిగి పొందడం చాలా సంతోషంగా ఉందనిపవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తన సీనియర్ రెన్షి రాజాతో కలిసి ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కరాటే డ్రెస్‌లో పవన్ మరింత ఆకట్టుకుంటున్నారు. కాగా, పవన్ హరిహర వీరమల్లు సినిమా కోసం మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్‌మళ్లీ ప్రారంభించారు. ఇందుకోసం రెన్షిరాజా సాయాన్ని తీసుకున్నట్టు సమాచారం. అలాగే "ఓజీ" అనే చిత్రంలో కూడా పవన్ తన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాన్ని ప్రదర్శించినట్టు తెలుస్తోంది.

# మొయినాబాద్ రిసార్ట్‌లో నటి కల్పిక రచ్చ..



సినీ నటి కల్పిక గణేష్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. రీసెంట్‌గా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపుతోంది. సోమవారం మధ్యాహ్నం రిసార్ట్‌కు ఒంటరిగా వచ్చిన కల్పిక, రిసెప్షన్ వద్ద సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించారు. రిసార్ట్ మేనేజర్ కృష్ణపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మెనూ కార్డు, రూమ్ తాళాలను ముఖంపై విసిరేసినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. "సిగరెట్స్ ఏది రా..!" అంటూ సిబ్బందిపై ఊగిపోయిన ఆమె, దాదాపు 40 నిమిషాల పాటు హంగామా సృష్టిస్తూ నానా రచ్చ చేసిందట. ఆ తర్వాత కల్పిక మాట్లాడుతూ, తాను ఎలాంటి తప్పు చేయలేదని, రిసార్ట్ సిబ్బంది తాను అడిగిన చిన్న విషయాలను కూడా పట్టించుకోకుండా నన్ను ఇబ్బందికి గురి చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై ఆమె తీసిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కస్టమర్‌గా అక్కడికి వెళ్లినప్పుడు కనీస మర్యాద, స్పందన లేకపోవడం నన్ను ఎంతగానో బాధించిందని, అందుకే వారిని బూతులు తిట్టాల్సి వచ్చిందని పేర్కొంది. ఒక కేసులో ఇరుక్కున్న నేను డిప్రెషన్‌లో ఉండడంతో కాస్త రిలాక్స్ అవ్వడానికి అక్కడికి వెళ్తే అక్కడ కూడా మనశ్శాంతి కరువైందని ఆవేదన వ్యక్తం చేసింది. నేను ఎవరిని ఇబ్బంది పెట్టడానికి అక్కడికి వెళ్లలేదని పేర్కొంది. అలానే అక్కడ తాను తీసిన వీడియోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇది కల్పికకు సంబంధించి తొలి వివాదం కాదు. కొద్ది నెలల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్‌లో జరిగిన ఓ ఘటనతో కూడా ఆమె వార్తల్లోకి ఎక్కారు. తన పుట్టినరోజు వేడుకల నిమిత్తం పబ్‌కి వెళ్లిన కల్పిక, అర్ధరాత్రి డిజర్ట్ విషయంలో సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.ఆ సమయంలో ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో లైవ్ వీడియో పెట్టి, "పబ్ సిబ్బంది తనతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు" అంటూ ఆరోపించారు. అయితే, పబ్ యజమాన్యం మాత్రం ఆమెనే తప్పుబడుతూ, ప్లేట్లు విసిరేయడం, బాడీ షేమింగ్ చేయడం వంటి పనులకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. దీంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో 324(4), 352, 351(2) BNS సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అంతే కాకుండా, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులపైనా ఆమె అసభ్య పదజాలంతో మాట్లాడింది. ఈ వ్యవహారం కూడా సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో, నెటిజన్లు కల్పిక ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పబ్లిసిటీ కోసమో లేక మానసిక ఒత్తిడిలో ఆమె అలా చేస్తుందో అర్థం కావడం లేదు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# నైట్ షెడ్యూల్ టైం.. రాంచరణ్ పెద్ది షూటింగ్

ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటిస్తోన్న చిత్రం పెద్ది పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.పెద్ది షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం నైట్ (రాత్రిపూట) షూటింగ్ కొనసాగుతుంది. రామోజీఫిలింసిటీలో రాంచరణ్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, రాంచరణ్‌పై వచ్చే పాటను కూడా షూట్ చేయనున్నారట. త్వరలోనే షూటింగ్‌కు సంబంధించి మరిన్ని వివరాలపై క్లారిటీ రానుందని తెలుస్తోంది.పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com